సూర్య 17 వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 15 మే 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 168
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. సప్తమి తె.5.53, ఆశ్లేష సా.4.55, వర్జ్యం ఉ.6.36 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.11.30 నుంచి 12.21 వరకు

# వారణాసిలో మోడీ నామినేషన్



- నామినేషన్ కార్యక్రమానికి చంద్రబాబు, పవన్‌లు హాజరు
- మోడీకి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ అగ్రనేతలు
- ఏపీలో పోలింగ్ ట్రెండ్‌పై చంద్రబాబు, పవన్‌లకు మోడీ అభినందనలు
- భారీగా హాజరైన సాధువులు, ఇతర బిజెపి మంత్రులు, నేతలు
- యూపీ సీఎంతో సహా 12 రాష్ట్రాల సీఎంలు





ప్రధాని నరేంద్రమోడీ వారణాసిలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ స్థానం నుంచి ప్రధాని వరుసగా మూడోసారి పోటీ చేస్తున్నారు. జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ సమర్పించే టైంలో మోడీ వెంట సాధువులు, యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ ఉన్నారు. మోడీ నామినేషన్‌ను నలుగురు నేతలు బలపర్చారు. వాళ్లలో అయోధ్య ఆలయ పూజారి, ఒకరు దళితుడు, మరో ఇద్దరు ఓబీసీ నేతలు ఉన్నారు.
మోడీ నామినేషన్ కార్యక్రమానికి 18 మంది కేంద్ర మంత్రులు హాజరయ్యారు. యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ సహా 12 రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు.

వివరాలు-6లో

## సైన్యంపై ఎదురు తిరిగిన పౌరులు



6 లో

- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఆగ్రహ జ్వాలలు ?
- ద్రవ్యోల్బణం, ఇస్లామాబాద్ దోపిడీపై జనం మండిపాటు
- ఓ పోలీస్‌పై మూకదాడి చేసి హత్య
- ఆందోళనకారులను అదుపు చేయడానికి భద్రతా దళాల కాల్పులు

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై కేటీఆర్ సమావేశం



6 లో

- 27న నల్లగొండ - వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

## బైడెన్‌ను చంపాలనుకున్నా



6 లో

- వైట్‌హౌస్‌పై దాడి కేసులో నేరాన్ని అంగీకరించిన సాయి వర్షిత్
- కొన్ని వారాల పాటు ప్లాన్ చేసిన వైనం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ఏపీలో ఆగని గొడవలు



2 లో

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు ముగిశాయి. పెద్ద ఎత్తున పోలింగ్ నమోదైంది. కానీ ఎన్నికల సందర్భంగా పలు చోట్ల తలెత్తిన ఉద్రిక్తతలు మాత్రం కొనసాగుతున్నాయి. టీడీపీ, వైసీపీ వర్గాల దాడులు, ప్రతిదాడులతో కొన్ని చోట్ల హింసాత్మక వాతావరణం నెలకొంది.

## ఓటేశాం.. ఇక వెళ్లొస్తాం!



2 లో

- సొంతూరు నుంచి పట్నానికి బయల్దేరిన ఆంధ్రా జనం
- వివిధ దేశాల నుంచీ వచ్చేసిన ప్రవాసాంధ్రులు
- టోల్‌గేట్ల వద్ద బారులు బారులుగా వాహనాలు

## త్వరలోనే కొత్త రేషన్ కార్డులు

- కావాలనే పవర్ కట్ చేస్తున్నారు
- హరీశ్ రావు కొందరితో తలతిక్క పనులు చేయిస్తున్నారు
- కాంగ్రెస్ 9 నుంచి 13 సీట్లు గెలుస్తుందన్న ముఖ్యమంత్రి
- కాంగ్రెస్, బీజేపీలలోకి ఎమ్మెల్యేలు వెళితే బీఆర్ఎస్ ఉండదన్న రేవంత్ రెడ్డి

విద్యుత్ శాఖలో కొందరు కావా లనే పవర్ కట్ చేస్తున్నారని అందుకే కొన్నిచోట్ల విద్యుత్ కోతలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు కొందరితో ఇలాంటి తలతిక్క పనులు చేయి స్తున్నారని ఆరోపించారు.



6 లో

## అంతా ఇంతే!





విదేశాల్లోకి వెళ్లి గెలుపు ఓటములను విశ్లేషిస్తారు

## సీఎం జగన్ విదేశీ టూర్‌కు సీబీఐ కోర్టు గ్రీన్ సిగ్నల్

- అక్రమాస్తుల కేసులో ప్రధాన నిందితుడిగా వైఎస్ జగన్
- విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తప్పనిసరి
- ఆ మేరకు బెయిల్ షరతులు
- ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకు విదేశాల్లో సీఎం జగన్ కుటుంబం విహారయాత్ర



2 లో

ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విదేశీ పర్యటన కోసం సీబీఐ కోర్టు అనుమతించింది. ఆయన ఈనెల 17 నుంచి జూన్ 1 వరకు యూకే వెళ్లేందుకు సీబీఐ కోర్టును ఇటీవలే అనుమతి కోరారు. కుటుంబంతో కలిసి జగన్ విదేశాలకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది.

## తెలంగాణ ఉద్యమంలో సగరులది కీలక పాత్ర

- కఠోర తపస్సుతో గంగను రప్పించిన భగీరథుడు
- సహనం, ఓపిక ఆయన సొంతం
- శ్రీ భగీరథ జయంతి ఉత్సవాలలో ఈటల రాజేందర్



6 లో

తెలంగాణ ఉద్యమంలో సగరుల పాత్ర కీలకమని మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సగర ఉప్పర సంఘం ఆధ్వర్యంలో మాదమ్ శెట్టి కృష్ణసాగర్ అధ్యక్షతన భగీరథ జయంతి ఉత్సవాల ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

## బిల్లులు ఆపండి

- జగన్ చివరి నిమిషంలో సొంత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు... అడ్డుకోండి
- నిబంధనలకు విరుద్ధంగా బిల్లులు చెల్లిస్తున్నారన్న చంద్రబాబు
- దీనిని తక్షణమే నిలుపుదల చేయాలని గవర్నర్‌కు విజ్ఞప్తి
- బటన్లు నొక్కిన పథకాలను ఇప్పటిదాకా ఎందుకు విడుదల చేయలేదంటూ ఆగ్రహం



2 లో

ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఓ లేఖ రాశారు. అపధర్మ(వైసీపీ) ప్రభుత్వం చివరి నిమిషంలో తన సొంత కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లులను విడుదల చేసేందుకు సిద్ధమైందని తెలిపారు.

## వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవాలి

భారత దేశంలోని పాఠశాలలు, కళాశాలలు దాదాపు ఒకటిన్నర నుంచి రెండు మాసాల వరకు వేసవి సెలవులను ప్రకటించాయి. వాతావరణం వేడెక్కుతున్నది. వేసవి తాపం, వడదెబ్బ ప్రజలను ఇంటికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. ప్రభుత్వ వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ హెచ్చరిక జారీ చేసే స్థాయికి చేరింది. వేసవి సెలవుల్లో పిల్లలు, యువత ఆటపాటలతో ఆనందంగా గడువుతున్నారు. వేసవి సెలవుల్లో పిల్లల ఆసక్తులను గమనించాలి, ఏ రంగం పట్ల ఆకర్షితులవుతున్నారో తెలుసు కోవాలసిన కనీస బాధ్యత తల్లితఒమద్రులకు, పెద్దలకు, సంరక్షకులకు ఉన్నది. పిల్లల/యువత ఆసక్తిని గమనించి ఆయా రంగాల్లో శిక్షణను అందించాలి లేదా ఏర్పాటు చేయాలి. సెలవు దినాల్లో పిల్లలు చేస్తున్న పనులు వారి భవిష్యత్తు నిర్మాణానికి, వ్యక్తిత్వ వికాసానికి, విజ్ఞానాన్ని పెంచుకోవడానికి, ప్రకృాఎతి అద్భుతాలను వీక్షించడానికి, తమకు ఇష్టమైన కళల్లో శిక్షణ పొందడానికి, ఆసక్తి కలిగిన ఆటల్లో మెలకువలు పెంచుకోవడానికి, వినోద విజ్ఞాన యాత్రలతో దేశ విదేశీ ప్రజల జీవనశైలితో పాటు పర్యాటక ప్రదేశాల విశేషాలు అవగాహన చేసుకోవడానికి, తమ అభిరుచులను సాకారం చేసుకోవడానికి, తమకు ఇష్టమైన ఇతర పుస్తకాలు చదవుకోవడానికి, సృాఎజనశీల ఆలోచనలు చేయడానికి, ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవడానికి, నైపుణ్య శిక్షణల ప్రణాళికలు వేస్తున్నారు, వాటిని అమలు చేస్తూ విజ్ఞాన వినోదాలను పొందుతూ ముందుకు సాగుతున్నారు. పిల్లల శారీరక, మానసిక, భావోద్వేగ, సాంస్కృాఎతిక, ఆధ్యాత్మిక, సామాజిక వికాసం పెంచడానికి వేసవి సెలవులు మంచి అవకాశాలను కలిపిస్తాయి. వేసవి సెలవుల్లో పిల్లలు, యువత ఆరోగ్యంగా ఉండడానికి అవసరమైన సదుపాయాలను తల్లితండ్రులు కల్పిస్తున్నారు. వేసవి సెలవులను వృాఎధా చేయకుండా తమ ఆరోగ్యాలను కాపాడుకుంటూనే తమ విజ్ఞానంతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుకోవడానికి వినియోగించుకోవాలి. సెలవుల్లో పిల్లల దృాఎష్టిని నూతన పుస్తకాల పఠనం వైపు మరల్చాలి. పుస్తక పఠనం ఒక మంచి అలవాటు అని అవగాహన కల్పించాలి. ప్రకృాఎతిలో దాగిన రహస్యాల గుట్టు తెలుసుకోవడానికి ఆస్కారం ఇవ్వాలి. సైన్స్ మ్యూజియం, సర్కస్, జూ లాంటి వివిధ ప్రదర్శనలకు తీసుకు వెళ్లడం మరువరాదు. మన భారతీయ లలిత కళలు, సంస్కృాఎతి వారసత్వ సంపదలను నేర్పించే ప్రయత్నాలు చేయాలి. ప్రతి రోజు ఏదో ఒక విషయం కేంద్రంగా వ్యాసాలు రాయడం, కవితలు రాయడం లాంటి ఆసక్తులను పెంచాలి. పెంపుడు జంతువుల పట్ల ఆప్యాయత, గ్రామీణ వాతావరణాలను పరిచయం చేయడం మంచిది. మానవ సంబంధాల ప్రాధాన్యాన్ని వివరించాలి. మన సమీప బంధువులను పరిచయం చేయడానికి ఇండ్లకు/శుభకార్యాలకు పిల్లల్ని తీసుకు వెళ్ళడం ఉత్తమంగా భావించాలి. డ్రాయింగ్, పేయింటింగ్ లాంటి కళలను పరిచయం చేయాలి. కొత్త ఆటలను పరిచయం చేయాలి. తప్పనిసరిగా సైక్లింగ్, స్విమ్మింగ్లను నేర్పించాలి. చెస్, క్యారమ్ లాంటి ఇండోర్ గేమ్స్ పట్ల ఆసక్తిని పెంచే ప్రయత్నాలు చేయాలి. మంచి సందేశాత్మక సినిమాలు, వీడియోలను చూపించాలి. ప్రముఖ వ్యక్తుల జీవిత చరిత్రలు చదివించాలి. జనరల్ నాలెడ్జ్ పెరిగే విధంగా దినపత్రికలు చదివించడం, టివీల్లో వార్తలు వినిపించడం, సమకాలీన సమస్యలను చర్చించాలి. వేసవి సెలవుల్లో నిర్వహించే ఆన్లైన్, ఆఫ్లైన్, వేసవి శిబిరాల శిక్షణల్లో చేర్పించాలి. వాతావరణ కాలుష్యం పట్ల అవగాహన కల్పించే పుస్తకాలు, వీడియోలు చూపించాలి. వేసవిలో నిత్యం యోగా, ప్రాణాయామం, వ్యాయామం, పాటలు పాడడం, నృాఎత్యం చేయడం, సంగీతం లాంటి కళలను పరిచయం చేయాలి. కరాటే వంటి ఆత్మ రక్షణ కళల్లో శిక్షణ కల్పించాలి. అమ్మతో సమయం గడపడం, నాన్నతో బయటకు వెళ్ళడం, డిజిటల్ యుగవు నైపుణ్యాలను నేర్చుకోవడానికి సాధన చేయాలి. బాలురు బాలికలకు వంట చేయడం నేర్పించాలి. తాతలు, బామ్మలతో ముచ్చటిస్తూ వారి అనుభవాలను, జీవన విలువలను తెలుసుకునే విధంగా చూడాలి. మన వారసత్వ సంపదలైన రామాయణ మహాభారతాలను చదివించడం లేదా చెప్పడం ఉత్తమమైనదిగా పరిగణించాలి. ఉద్యానవనాలు లేదా ఇతర ఉత్తేజకరమైన గమ్యస్థానాలకు తీసుకెళ్లాలి. సమ్మర్ హాలిడేస్ను ఫన్ డేస్గా మార్చడంతో పిల్లలు తమ వ్యక్తిత్వాలను, విజ్ఞాన వినోదాలను పెంపొందించుకుంటారు. ఆర్ట్ ఆఫ్ రీడింగ్,ఆర్ట్ ఆఫ్ రైటింగ్, ఆర్ట్ ఆఫ్ లిజనింగ్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ అంశాలను పిల్లలకు పరిచయం చేయాలి. నైపుణ్య శిక్షణ శిబిరాలు, నూతన నైపుణ్యాలను నేర్పే శిక్షణలు(స్కిల్లింగ్), నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం(అప్స్కిల్లింగ్) లాంటి అవకాశాలను వదులుకోరాదు. తమ కారీర్ ఎంపిక, కారీర్ సాధనకు పునాదులు వేసుకోవడానికి వేసవి సెలవులు వరాలుగా పని చేస్తాయని తెలుసు కోవాలి. శారీరక దృాఎఢత్వం పెంచుకోవడానికి అవుట్ డోర్ ఆక్టివిటీల్లో చురుకుగా పాల్గొనాలి. రాత్ర వేళల్లో అంతరిక్ష రహస్యాల అద్భుతాలను చూపిస్తూ ఆసక్తిని, అవగాహనను పెంచాలి. తోటల పెంపకం, మొక్కలకు నీరు పోయడం, పాదులు చేయడం, గార్డెనింగ్ పట్ల ఆసక్తిని పెంచడం మంచిది. గృాఎహంలో తన గదిని శుభ్రంగా ఉంచుకోవడాన్ని అలవాటు చేయాలి. జనరల్ నాలెడ్జ్ క్విజ్ల పట్ల ఇష్టాన్ని పెంచాలి. సమీప గ్రంధాలయాలను సందర్శించే అలవాటు చేసుకోవాలి. సైన్స్ ప్రయోగాలు చేయడం, వాటిలో దాగిన సూత్రాలను అవగాహన చేసుకోవడం, టెక్నికల్ స్కిల్స్ పెంచుకోవడం నేర్పాలి. సాయంత్ర వేళల్లో లేదా అనుకూల సమయాల్లో సహజ ప్రకృాఎతి వనాల్లో లేదా సుందర ప్రదేశాల్లో పిక్నిక్స్ ఏర్పాటు చేయాలి. పక్షులకు నీరు, ఆహార ధాన్యాలు పెట్టడం అలవాటు చేయాలి. తమ వేసవి సెలవుల అనుభవాల వివరాలను రాయడం నేర్పించాలి. స్వచ్ఛందంగా తమ వంతు సేవలు చేయడం నేర్పించాలి. వాతావరణం అనుకూలిస్తే అటవీ ప్రాంతాల్లో ట్రెక్కింగ్, అడ్వెంచర్ స్పోర్ట్స్, తెరమరుగైన గత కాలవు ఆటపాటలు, ఒక రోజులో ముగిసే ఆసక్తిగల ప్రదేశాల యాత్రలు, ఫోటోగ్రఫీ మెలకువలు నేర్చుకోవడం లాంటి నూతన రంగాల్లో ప్రవేశం పొందాలి. వేసవి సెలవులు రేపటి భవితకు పునాదులు పటిష్ట పరచాలి. నేటి పోటీ ప్రపంచంలో సెలవులను వృాఎధా చేస్తే మన ఎదుగుదల కుంటుపడుతుంది. సక్రమంగా వినియోగించుకున్న పిల్లలకు వరంగా, కాలాన్ని వృాఎధా చేస్తున్న పిల్లలకు శాపంగా వేసవి సెలవులు మారతాయని తెలుసు కోవాలి. ఆనంద ఆరోగ్యాలతో పాటు పరిపూర్ణ జ్ఞానం పొందే విధంగా మనందరికీ వేసవి సెలవులు ఉపకరించాలి. నేటి సమయపాలన రేపటి భవితకు పునాది కావాలని పిల్లలు/కళాశాల యువత తెలుసుకొని క్రమశిక్షణతో మసలు కోవాలి.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన పట్టణ ఓటరు

● మినీ ఇండియా హైదరాబాద్ లో ఓటింగ్ తగ్గుదల ● సాటి తెలుగు వారు ఓటింగ్ కోసం సొంతూళ్లకు వెళ్లటమే కారణం ● చాలా పోలింగ్ స్టేషన్లలో అధికారులు, పార్టీ కార్యకర్తలు, ఏజెంట్ల కే పరిమితం ● హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో త్యల్పంగా 39.17 శాతం ఓటింగ్ ● సమాజం చాలా చైతన్య మయింది అనే భ్రమలో మనమున్నామా?

డా.యం. సురేష్ బాబు
91 99899 88912

హైదరాబాద్,సికింద్రాబాద్, మల్కాజ్గిరి ఓటర్లు మరోసారి ఎన్నికల ప్రక్రియను నిర్వీర్యం చేశారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు నెలల తరబడి అవగాహన కార్యక్రమాలు, విస్తృాఎత ప్రచారం చేసినప్పటికీ నగరవాసులు సోమవారం పోలింగ్ కేంద్రాలకు రాలేదు. మొత్తం 3,986 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు దిశానిర్దేశం చేసేందుకు స్టాళ్లను ఏర్పాటు చేసిన ఎన్నికల కమిషన్ చాలా పోలింగ్ స్టేషన్లలో రాజకీయ పార్టీ కార్యకర్తలు, ఏజెంట్లు, ఎన్నికల అధికారులు, పోలీసులు, సహాయక సిబ్బంది మాత్రమే కనిపించారు. దురదృాఎష్టవశాత్తూ, వారి సమయం గణనీయమైన భాగం ఓటరు కోసం వేచిఉండాల్సిన పరిస్థితి. 50 శాతం కంటే తక్కువ పోలింగ్ నమోదైన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో అత్యల్పంగా 39.17 శాతం, సికింద్రాబాద్ లో 42.48 శాతం, మల్కాజ్గిరి లో 46.27 శాతం పోలింగ్ నమోదైంది .సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో 47.88 శాతంపోలింగ్ నమోదైంది. సామజిక మాధ్యమాలలో ట్విట్టర్ వాట్స్ యా ప్ ఇంస్టాగ్రామ్ లో 'హైదరాబాద్' అని సెర్చ్ చేస్తే,మనకు కనిపించే ట్వీట్లలో, పోస్టుల్లో ఎక్కువగా కనిపించేవి ఒకటి తమ విధులనునిర్వర్తించనందుకు ప్రభుత్వాన్ని తిట్టిపోసే వారు, రోడ్ల పై డ్రైనేజీ నీరు ఫోటోలు, రోడ్లపై చెత్తాచెదారంకావచ్చు, కరెంటు కోతలు కావచ్చు, దారుణమైన రోడ్లు లాంటివి ఎత్తి చూపడానికి హైదరాబాదీలు తమ ఆందోళనలను వ్యక్తంచేయడానికి వెనుకాడరు, ఇలాంటివి చూసినప్పుడు సమాజం చాలా చైతన్య మయింది అనే భ్రమలో ఉన్నారు .అయితే వాస్తవంగా తమ గళం వినిపిస్తారనిభావించిన రోజు సగానికి పైగాఓటర్లు పోలింగ్ కేంద్రాల దగ్గర ఎక్కడా కనిపించరు . హైదరాబాద్ లో ఓటరు ఉదాసీనతచాలా కాలం నాటిది. కొన్ని కారణాల వల్ల ఈ పట్టణమహానగరం ఇటీవలి కాలంలో సరైన పోలింగ్ శాతాన్నిసాధించలేకపోయింది. 2019 లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్పార్లమెంట్ నియోజకవర్గం కేవలం 46.5 శాతం, హైదరాబాద్, మల్కాజిగిరి లో 44.84 శాతం, 46.93 శాతం మాత్రమే పోలింగ్నమోదైంది. 2014లో కూడా ఈస్థానాలకు 51 నుంచి 53 శాతం మధ్య పోలింగ్నమోదైంది. అదేవిధంగా ఇటీవల జరిగిన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ జిల్లాలో కేవలం 47.88 శాతం మాత్రమే పోలింగ్నమోదైంది. ఓటు ప్రాముఖ్యతను ప్రజలకుతెలియజేసేందుకు జిల్లా ఎన్నికల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా పలుమార్లు చొరవ చూపడంతో ఈనిరాశాజనక గణాంకాలు నమోదయ్యాయి. ఈసారి నగరంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) కార్యక్రమాన్ని ప్రహసనంగా పెద్ద ఎత్తున నిర్వహించినా ప్రయోజనం లేకపోయింది. అభ్యర్థులతో ముఖాముఖీ చేపట్టే పౌర సంస్థలు ఎక్కడా కార్యక్రమాలు నిర్వహించలేదు. నిఘా వేదికలు, ఓటరుచైతన్య సంస్థలు కేవలం పత్రికా ప్రకటనలకు, వాట్సాప్ సందేశాలను షేర్ చేయడం తప్పపెద్దగా చేయగలిగింది ఏమి లేదు. పట్టణ ఓటర్ల ఉదాసీనతను తిప్పికొట్టే ప్రయత్నంలో, చెప్పుకోదగ్గ మార్పును రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేయలేదు . మల్టీ నేషనల్ కంపెనీలు, కార్పొరేషన్లు తమ ఉద్యోగులలో ఓటరుభాగస్వామ్యాన్ని పెంచేందుకు చర్యలు, అవగాహన కార్యక్రమాలు, ఓటర్ చైతన్య యాత్రలు,ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్ర అలాగేమెరుగైన సమాజానికి దోహదపడే చర్యలు గురించి కార్పొరేట్ ఉద్యోగులకు అవగాహన కల్పించడంలో ఎన్నికల సంఘం పూర్తిగా చతికిలపడింది. చిరునామా వివరాలను నవీకరించడం వంటి సాధారణ సమస్యలనుపరిష్కరించడానికి సహాయం అందించి, అలాగే పోలింగ్ స్టేషన్లో మెరుగైన వసతులు ఉండేట్లు చూసి, హైదరాబాదులో ఓటు హక్కు ఉన్నవారుతమ ఓటు హక్కును వినియోగించుకునేలాప్రేరేపించడంపై తక్షణ దృాఎష్టి కేంద్రీకరించబడినప్పటికీ, ఇతర రాష్ట్రాల ఉద్యోగులువారి ఓట్లను వారి ప్రస్తుత నివాసస్థలానికి బదిలీ చేయడానికి వీలు కల్పించడం దీర్ఘకాలికలక్ష్యం. హైదరాబాద్, తరచుగా మినీ ఇండియాగా పిలువబడుతుంది,దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులుఉన్నారు.

వారిలో చాలా మందికి వారిస్థానిక రాష్ట్రాలలో ఓటు హక్కు ఉంది,స్థానిక ఎన్నికల ప్రక్రియలలో వారి ప్రమేయాన్ని పరిమితంచేస్తుంది. ఓటు వేసే కొద్దిమందిఎలక్టోరల్ రోల్స్లో తమ పేర్లులేకపోవడాన్ని తీవ్ర నిరాశ నిస్పృాఎహలకు లోనవుతున్నారు, టర్నౌట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్ , సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్తోప్రారంభమైన పోల్ వాచ్డాగ్ అలాగే 2010లో ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమం ఫలితంగా 2014 లోక్సభ ఎన్నికలలోభారతదేశం ఓటింగ్ రికార్డును సృాఎష్టించింది. 2009లో, ఓటింగ్ శాతం58%గా ఉంది, ఇది 2014లో 66.4%కి పెరిగింది, 2019లో 67.6%కిపెరిగింది. ఇప్పుడు, ఎలెక్షన్ కమిషన్ దానిని 70% దాటాలని భావిస్తోంది. భారత ఎన్నికల కమిషన్ టర్నౌట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్ ద్వారా ఓటర్లకు చేయూత నిస్తుంది ఇది 2024 లోక్సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంపొందించేందుకు



ఉద్దేశించిన ఓటర్ ఔట్రీచ్ కార్యక్రమం.నాలుగు కీలక రంగాలపై దృాఎష్టిసారించడం ద్వారా ఓటరు ఓటింగ్ శాతాన్ని70% దాటించడమే దీని లక్ష్యం. ఈప్రక్రియలు అన్నీ ఓటరు వద్దకు తీసుకెళ్లడంలోఎన్నికల సంఘం పూర్తిగా విఫలమైంది. ఎన్నికల కమిషన్ కు చాలా అధికారాలు,హక్కులు ఉన్నా పనితీరులో చాలా పేలవంగా ఉంటున్నది. తప్పుడు అఫిడవిట్ల విషయంలో, అభ్యర్థులు డబ్బు ఖర్చు చేసేటప్పుడు సరైన రిజిస్టర్ మైంటైన్ చేయకపోవడం, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు ఉత్సవ విగ్రహాలుగా ఉండడం. నామినేషన్ రోజున ర్యాలీ వందల సంఖ్యలో వాహనాలురావడం, కొన్ని చోట్ల ఏనుగులు, ఒంటెలు వినియోగించడం, కరపత్రాలు, హోర్డింగ్ లపై ప్రచురణ కర్త పేరు లేకపోవడం,ప్రధాన కూడళ్లలో ఇబ్బందికరంగా ఫ్లెక్సీలు ఉండడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం వినియోగం ఏరులై పారుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఒక్క వాహనానికి పర్మిషన్తీసుకుని పదుల వాహనాలలో డీజే సాంగ్స్, విపరీతమైనధ్వని కాలుష్యం ఉన్నా పట్టించుకోరు. డబ్బు మద్యం వస్తువులు బహుమతులు నిర్వాసిత ప్రాంతాలలో మద్యం భోజనాలు అరికట్టలేక పోతున్నారు. రెసిడెన్షియల్ ఏరియాల్లో బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నారు. సమయం సందర్భం లేకుండా ఖర్చు చేస్తున్న అభ్యర్థులను నిలువరించే ప్రయత్నం చేయడం లేదు. పట్టణ ప్రాంతాలల్లో ఓటింగ్ శాతం పెంచడానికి డిమాండ్లేని స్టార్ క్యాంపెయినర్ పేరుతో వచ్చి రాని తెలుగులో ఫోన్ సందేశాలకు లక్షలులక్షలు వెచ్చిస్తున్నారు కానీ ప్రతిసారి ఓటింగ్ పెంచడంలో విఫలమయ్యారు. ఎన్నికల సమయంలో ఎవరైనా సమాచారం ఇచ్చినప్పుడు దానికి దీటుగా టాస్క్ ఫోర్స్ చర్యలు లేకుండా ఉంటున్నాయి. ఓటరు చైతన్యం కొరకుఏర్పాటు చేయవలసిన సమావేశాలు నిర్వహించరు. ఎవరైనా స్వచ్ఛంధ సంస్థలు ఏర్పాటు చేస్తే వాటికి చుట్టపు చూపుగా వెళ్లడం తప్ప, విద్యార్థులను ప్రోత్సహించి ప్రజాస్వామ్యం పై పనికొచ్చే పోటీలు నిర్వహించరు. పాటలు బహుళ ప్రాచుర్యం చేయమని ఎంతో శ్రమకోర్చి ఇస్తే ఇంతవరకు జిల్లా ఎలక్టోరల్ ఆఫీసర్లకు పంపలేదు. చిత్తశుద్ధి లేని అధికారులను ఏమనాలి.

# బలవుతున్న తెలంగాణ బహుజనులు



● తెలంగాణ ఉద్యమం పేరుతో కేసీఆర్ చేత మోసపోయిన సమాజం లో 93% పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లకు రాజకీయంగా ఒదిగిందేంటి? ● మరోసారి తెలంగాణ పునర్ నిర్మాణం పేరుతో రెడ్ల నాయకత్వం మోసం ● కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ మూడు పార్టీలు ఒకే తాను ముక్కలు ● అణగారిన కులాలకు సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక విజయాలు

పుల్లెంల గణేష్
9553041549

తెలంగాణ సమకాలీన రాజకీయ అంశాలను పరిశీలిస్తే తెలంగాణ ఉద్యమం పేరుతో కేసీఆర్ చేత మోసపోయిన ఇక్కడి మెజారిటీగా ఉన్న బహుజన ప్రజలు మరోసారి తెలంగాణ పునర్ నిర్మాణం పేరుతో రెడ్ల నాయకత్వం లోని కాంగ్రెస్ పార్టీ చేత మోసపోవడానికి సిద్ధం అయ్యారు అది ఎలాగో తెలంగాణ సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృాఎతిక చారిత్రకా పరిణామాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయి. ఒకే భాషా ప్రయుక్త రాష్ట్రంగా నెహ్రూ ఆధ్వర్యంలో తెలంగాణ ఆంధ్ర రాష్ట్రంలో కలిసిన, అతికొద్ది కాలానికె ఆంధ్ర ప్రజల చేత నీళ్లు నిధులు నియామకాల పేరుతో మోసపోతున్నామని గ్రహించిన తెలంగాణ ప్రజలు ప్రత్యేక తెలంగాణ కావాలని 1969 లో ఉద్యమం చేపట్టగా అది విఫలమయి మళ్లీ 2001 ఉద్యమం తో కెసిఆర్ నాయకత్వంలోని 2014 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా సాధించుకోబడింది. అయితే అసలు చరిత్రను లోతుగా గమనిస్తే నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలోని రెడ్ల పోరుని తట్టుకోలేక కాంగ్రెస్ నుండి వేరుపడి ఎన్టీ.రామారావు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ వేదికగా కమ్మల రాజ్యాన్ని స్థాపించుకున్నారు. మరి కొంతకాలానికి తెలుగుదేశం పార్టీలో ని కమ్మల పోరుని తట్టుకోలేక వెలమ కులానికి చెందిన కెసిఆర్ వెలమల నాయకత్వంలో వెలమ రాజ్యన్ని స్థాపించుకోవడానికి ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టి, నీళ్లు నిధులు నియామకాలు అనే అంశాలను మెజారిటీగా ఉన్న ఇక్కడి 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లకు చూయించి 10 సంవత్సరాల పాటు వెలమ రాజ్యాన్ని కెసిఆర్ నిర్మించుకున్నాడు.

ఇక అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో భారత రాజ్యాంగాన్ని కాదని 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ల జీవితాల్లో సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృాఎతి పరంగా విప్లవాత్మక మార్పులు జరిగాయ అంటే ఏమి లేదనే చెప్పక తప్పదు. అయితే నీళ్లు నిధులు నియామకాల పేరుతో 0.5% ఉన్న వెలమ కులానికి చెందిన కెసిఆర్ నాయకత్వంలో 93% పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లు రాజకీయంగా మోసపోతే మళ్లీ తెలంగాణ పునర్ నిర్మాణం పేరుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేత మోసపోవడానికి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు సిద్ధమయ్యారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయగా ఆరు గ్యారంటీలు వాటికి అదనంగా ఇచ్చిన 400 గ్యారంటీలు ఏవి కూడా తెలంగాణలోని మెజారిటీగా ఉన్న బీసీ ఎస్సి ఎస్టీ ల సామాజిక రాజకీయ ఆర్థిక పరిస్థితులను మార్చేటివిగా లేవు. ఎందుకంటే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న మరియు భవిష్యత్ లో ఇస్తామని చెప్పే మహాలక్ష్మి పేరుతో ప్రతి మహిళకి నెలకి 2500 రూపాయలు 500 గ్యాస్ సిలిండర్ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పేరుతో ప్రతియేట రైతులకి ఎకరాకి 15000, వరి పంటకు క్వింటాకు అదనంగా 500 బోనస్, గృాఎహ జ్యోతి పేరుతో ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇల్లు లేని వారికి ఇంటి స్థలము 5 లక్షల రూపాయలు, యువ వికాసం పేరుతో ఇచ్చే విద్యార్థులకు 5 లక్షల విద్యాభరోస కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూలు, చేయుత పథకం పేరుతో 4000 నెలవారి పింఛను, పది లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పైన పేర్కొన్న ఆరు కాంగ్రెస్ గ్యారంటీలు మరియు అదనపు 400 హామీలన్ని ఆచరణలో అమలుకు సాధ్యం కానీ హామీలుగానే ఉన్నాయి తప్ప తెలంగాణలో మెజారిటీగా ఉన్న బీసీ ఎస్సి ఎస్టీ ల సామాజిక రాజకీయ ఆర్థిక పరిస్థితులని మెరుగుపరిచేల లేవు.

తెలంగాణ రాజకీయాల్లో జరుగుతున్న మరో నూతన అద్భుతం ఏంటంటే చాలామంది మేధావులు విద్యావంతులు సామాన్యులు తెలంగాణలో ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా త్రిముఖ పోటీ అనగా కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ మధ్యనే అనుకుంటున్నారు కానీ నేను గమనించిన విషయం ఏంటంటే త్రిముఖ పోటీ కాదు ద్విముఖ పోటీ మాత్రమే జరగనుంది.అది ఎలాగంటే పది శాతం లేని అగ్రకులాలకి 90 శాతం పైగా ఉన్న అణగారిన కులాలకి మధ్యనే రాజకీయ యుద్ధం జరగనుంది. తెలంగాణలో ఒక సంవత్సరం క్రితం డా. విశారదన్ మహారాజ్ నాయకత్వంలో ఏర్పడిన ధర్మ సమాజ్ పార్టీ వేదికగా తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో నూతన విప్లవం పూరుడు పోసుకున్నదని అందరూ అంగీకరించాల్సిన సత్యం, వారు 14 సంవత్సరాల పాటు పూలే అంబేడ్కర్ కాన్షీరాం ల మార్గం లో వెళ్తూ సామజిక రాజకీయ సాంస్కృాఎతిక ఉద్యమాలు చేసి సైద్ధాంతిక నిబద్ధత కలిగిన బలమైన క్యాడర్ ని నిర్మాణంచేశారు.

డా. విశారదన్ మహారాజ్ ప్రకారం కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ మూడు పార్టీలు కూడా ఒకటే అంటున్నారు అది ఎలా నిరూపణ కాపాడుతున్నది అంటే గతంలో పదేళ్లు తెలంగాణ ని పరిపాలించిన కెసిఆర్ నాయకత్వం లోని బిఆర్ఎస్ పార్టీ బిజెపి నరేంద్ర మోడీ తీసుకొచ్చిన అనేక చట్టాలకి అంతర్గతంగా బహిరంగంగా మద్దతు ఇచ్చిన విషయం జగమెరిగిన సత్యం అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ముందు రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వం రాగానే కెసిఆర్ చేసిన అవినీతిని అంత బయటపెట్టి కేసీఆర్ ని జైల్లో వేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచాడు. కానీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక కేసీఆర్ ని జైల్లో వేసి అంశం పక్కన పెట్టేసి పార్టీలకతీతంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెడ్డి నాయకులు అందరూ కాంగ్రెస్ లో చేరి రెడ్ల ప్రభుత్వాన్ని బలపరుచుకునే పనిలో ఉన్నారు. కాబట్టి గత రాజకీయ పరిణామాల్ని గమనిస్తే అగ్రకుల పార్టీలైన బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకటేనని నిరూపణ కాపాడుతున్నది అందుకే తెలంగాణ రాష్ట్రంలో అగ్రకుల పార్టీలైన బీజేపీ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు అభిముఖం ఒక ధర్మ సమాజ్ పార్టీ మాత్రమేనని విశారదన్ మహారాజ్ వ్యక్తపరుస్తున్నారు. మొన్న తెలంగాణ కేంద్రంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విశారదన్ నాయకత్వం లోని ధర్మ సమాజ్ పార్టీ దాదాపు 100 శాసనసభ స్థానాలకు పోటీ చేసి ఎలాంటి హంగు ఆర్భటాలు, మీడియా ప్రచారం లేకుండా సైద్ధాంతిక నిర్మాణంతో యాభై వేల పైగా ఓట్లు సాధించుకోగలిగారు. ధర్మ సమాజ్ పార్టీ అధినేత విశారదన్ మహారాజ్ చెబుతున్న తెలంగాణ పునర్నిర్మాణం అంటే మహిళలని బస్సులో ఉచిత ప్రయాణం చేయించడం కాదు, 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్ ఇవ్వడం కాదు, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వడం కాదు, 2000 సంవత్సరాలుగా రెడ్డి రావుల గుప్పెట్లో బందీ అయిన భూమిని నిరుపేదలైన 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు భూ పంపిణీ చేయడమే తెలంగాణ పునర్ నిర్మాణం అనేదానికి మొదటి పునాది అని చెప్తున్నారు.

నేడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా అగ్రకుల పార్టీలకు అభిముఖంగా ధర్మ సమాజ్ పార్టీ కూడా తెలంగాణలోని అన్ని పార్లమెంట్ స్థానాలకి తమ అభ్యర్థులను పెట్టారు విశారదన్ మహారాజ్, ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు ప్రజలకు ఏమి విజ్ఞప్తి చేస్తున్నారంటే తరతరాలుగా బీసీ ఎస్సీ ఎస్టీలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మరియు ప్రత్యేక తెలంగాణలో రెడ్డి రావు కమ్మ కావు కరణం దొరల కుట్రలకి మెజార్టీగా ఉన్న బహుజనులం సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృాఎతికంగా నష్టపోయామని ఇక ఆ నష్టాన్ని పూరించుకోవడానికి తెలంగాణలో ధర్మ సమాజ్ పార్టీని 93% బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల కోసమే ఏర్పాటు చేసుకున్నామని చెప్తున్నారు.ఈ పార్లమెంటు ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలందరికీ ప్రభుత్వమే కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యని అందించాలని, ప్రభుత్వమే ఉచిత వైద్యాన్ని అందించాలని, ప్రభుత్వ ప్రైవేటు పరంగా ప్రభుత్వమే ఉచిత ఉపాధి కల్పించాలని, భూమి లేని ప్రతి నిరుపేద కుటుంబానికి భూ పంపిణీ చేయాలని, ప్రతి పెద కుటుంబానికి ప్రభుత్వమే సౌకర్యవంతమైన ఇల్లు కట్టించెల తమ అభ్యర్థులు పోరాటం చేస్తారని చెప్తున్నారు. వాటికి తోడుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ ఎస్సీ ఎస్టీ మహిళలకు ఉపకోట కోసం, ఎస్సీ వర్గీకరణ అమలు కోసం, కులగలను చేపట్టి జనాభా దామాషా ప్రకారం ఏ కులం ఎంత ఉందో వారికి అంత సంపదలో అధికారం వాటా ఇవ్వాలని పోరాటం చేస్తామని ఇలాంటి ఎన్నో ముఖ్యమైన అంశాలను చెప్తున్నారు , అగ్రకుల కాంగ్రెస్,బీజేపీ,బియర్ఎస్ పార్టీ లకి అభిముఖంగా 90% బీసీ ఎస్సి ఎస్టీ ప్రజల పక్షాన ధర్మ సమాజ్ పార్టీ ని పెట్టడమే విశారదన్ మహారాజ్ సాధించిన తొలి విజయం ఐతే అగ్ర కులాల రాజకీయల నుండి అణగారిన కులాలని పూర్తిగా వేరు చేసి ఎలాంటి సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృాఎతిక విజయాలు సాధిస్తారు కొంతకాలం వేచి చూడక తప్పదు..! కానీ అంతిమంగా స్వాతంత్రానికి ముందు స్వాతంత్రం తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత కూడా పది శాతం లేని రెడ్డి రావు కమ్మ కావు కరణం దొరల చేత 90% పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృాఎతికంగా నష్టపోతున్నారనేది సత్యం మాత్రం అందరూ ఒప్పుకోక తప్పదు కాబట్టి అణగారిన ప్రజలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సాధించుకున్న తెలంగాణకి అర్థం ఉంటాది తప్ప, నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఒక శాతం లేని వెలమల చేత, తెలంగాణ పునర్నిర్మాణ పేరుతో 4% ఎన్ని రెడ్ల చేత 90% బీసీ ఎస్సీ ఎస్టీలు పరిపాలించబడటం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యానికి వ్యతిరేకమైన అంశం కాబట్టి తెలంగాణ పునర్ నిర్మాణం పేరుతో 4% లేని రెడ్ల నాయకత్వంలో 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లు మరోసారి మోసపోతున్నారని నిరూపణ కాబడుతున్నది.

# బేంబేలెత్తిస్తున్న ఇరాన్

● అనవసరంగా ఇరాన్ ని గెలికి న ఇజ్రాయెల్ ● సిరియా రాజధాని లో వరుస దాడులు ● కవ్వింపు చర్యలకు పాల్పడటంతో ఇబ్బందులు ● ఆధునిక యుగంలో యుద్ధాలు ఏ దేశానికైనా మంచిదా? ● ముప్పును మానవతా దృక్పధం తో అంతా వ్యవహరించాలి

కనుమ ఎల్లారెడ్డి.
అమెరికా 93915 23027.

కోరి వైరాన్ని తెచ్చుకోవటమంటే ఇదే. గమ్మున ఉన్న ఇరాన్ ను అనవసరంగా ఇజ్రాయెల్ గెలికి నట్లు అయింది. పలాస్తినియులపై ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ వ్యతిరేకించింది. అందుకు సూచనగా ఇజ్రాయెల్ మండి పడింది. ఈ దిశలో ఏప్రిల్ మాసం లో సిరియా రాజధాని లో ఇరాన్ రాయబార కార్యాలయం పై ఇజ్రాయెల్ దాడి చేసింది. కేవలం ఇజ్రాయెల్ ను వ్యతిరేకించిన నేపథ్యం లో ఈ దాడి జరిగింది. గాజ లో ఇజ్రాయెల్ చేసిన దాడి వల్ల ఎంతోమంది బలి కావాల్సివచ్చింది. అనే విమర్శల వల్ల ఇజ్రాయెల్ ఇరాన్ పై దాడి చేస్తామని హెచ్చరించింది. ఈ హెచ్చరికను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. మా భూభాగం పై ఎటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడినా ఇజ్రాయెల్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని ముందుగానే హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్ భద్రతకు ముప్పు వాటిల్లితే మా ఆలోచన పంథ మారుతుంది. అణు బాంబులు వేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తాం అని ఇజ్రాయెల్ కు గట్టి హెచ్చరికలు చేసింది. ఇరాన్ కు అణు వస్త్రాలు తయారు చేసే బలం ఉంది, తగిన సామర్థ్యం ఉంది అని ఇరాన్ సుప్రీం కమాండర్ అయే తుల్లా అలీ ఖుమేని సలహాదారుడు కమల్ ఖరాజీ చెప్పారు. నిజానికి ఇరాన్ దగ్గర జన నష్టం కలిగించే అణు ఆయుధాలు ఉన్నాయి. దాదావు అరవై శాతం పైగా యురేనియం శుద్ధి చేసే సామర్థ్యం ఇరాన్ కలిగి ఉంది. దీన్ని ఇంకా పెంచే బలం కూడ కలిగి ఉండాలన్నదే ఆ దేశ శాస్త్రవేత్తల అభిప్రాయం. మా పౌరులకు, మా దేశ సార్వ బౌమాత్వానికి భంగం కలిగితే మాత్రం ఇజ్రాయెల్ కు మా దెబ్బ ఏమిటో రుచి చూపిస్తామని చెప్పడం విశ్వానికే కలవరం కలిగింది. ఇరాన్ తీవ్ర హెచ్చరిక ఇజ్రాయెల్ ను భయ కంపితులను చేసింది. అందుకే మిన్న కుండి పోయింది అనే తేట తెల్లమవుతోంది. అణు వస్రాలు వాడటం అంటే ఈ ఆధునిక యుగంలో ఏ దేశానికి మంచిది కాదు. ఇరాన్, ఇజ్రాయెల్ రెండు కూడ ఇక ఆరోపణలు చేసుకోకుండా ఉంటే మంచిది. నిజానికి గాజా లో పరిస్థితి చుస్తే ఎవరికైనా మనసు గాయం అవుతుంది. హమాస్ అంతం చూసే వరకు భీకర దాడులు ఉంటాయని చెప్పడం చుస్తే ఎటువంటి మానవత్వం ఇజ్రాయెల్ లో కనపడటం లేదు. పౌర నివాసలపై దాడి చేయరాదని అగ్రరాజ్యం కూడ ఇజ్రాయెల్ కు అల్టీ మేటం జారీ చేసింది. అటు ఇరాన్ అణు దాడినుంచి



ఇటు అమెరికా హెచ్చరికల నుంచి వస్తున్న ముప్పును మానవతా దృాఎక్పధం తో నెతన్యాహు శాంతి కోసం ప్రయత్నం చేస్తే మంచిది. ఇవేమి పట్టనట్లుగా ఉంటే మాత్రం ఇరాన్ అణు దాడికి ఇజ్రాయెల్ గురి కావాల్సి వస్తుంది. విశ్వ శాంతి కొరకు ఇరాన్ అణు వస్రాలు వాడదు అని, విశ్వ దేశాల సఖ్యత, సహకారం మేము కోరుకుంటామని, తేడా వస్తే మాత్రం అణు దాడికి వెనకంజ వేయం అని పరోక్షంగా ఇజ్రాయెల్ కు హెచ్చరిక చేసింది.

# దేశంలోని జ్యోతిష్కులకి సవాల్

ఏపీ అసెంబ్లీ 175 సీట్లలో ఎపార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి ..మొత్తం కూడితే ఖచ్చితంగా 175 రావాలి.

చెప్పగలిగిన జ్యోతిష్కుడు తన ఫలితాన్ని జూన్ ఒకటవ తేదీ లోగా క్రిందపెర్కొన్న చిరునామాకు పెట్టండి. సీల్డ్ కవర్లో రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపగలిగినట్లైతే జూన్ 5 తేదీ విజయవాడ ప్రెస్ క్లబ్ లో , కవర్లు ఓపెంచేసి సరి అయిన పలితం చెప్పిన జ్యోతిష్కులు నీ అక్కడే పెద్దమనుషులసమక్షంలో, ప్రెస్ వారిముందు సన్మానం చేయబడును. గతంలోకుడా ఇలాంటిప్రకటన ఇవ్వబడింది. అవుడు సరిఐన పలితం చెప్పినజ్యోతిష్కుడను ఏనుగు అంబారిపై విజయవాడ పురవీధుల్లో ఉరేగిస్తామని ప్రకటించాము. ఎవరూ ముందుకు రాలేదు. జ్యోతిష్కులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మీ చిత్తశుద్ధిని నిరూపించు కొండి. జ్యోతిష్యం అబద్దం.మోసం.బూటకం అనిప్రజలకు చెప్పేందుకు ఈ పోస్ట్.. జ్యోతిష్యాన్ని నమ్మి మోసపోవద్దు. జ్యోతిష్యంవలన ఎన్నోకుటుంబాలు నష్టపోతున్నాయి. అసలు జ్యోతిష్యం నిజమని ప్రపంచములో ఎక్కడా ఋజువుకాలేదు. 1975 లో 175 మంది ప్రపంచములోని వివిధరంగాల శాస్త్రజ్ఞులు జ్యోతిష్యం అబద్దం , మోసం , నమ్మవద్దనిప్రకటించారు. వారిలో 19 మంది నోబెల్ బహుమతి గ్రహీతలున్నారు . ఈజ్యోతిష్యం వలన 2000 సంవత్సరములో నేపాల్ రాజకుటుంబం మొత్తం హత్యకు గురైనారు. రోజూ టీవి లలో ఈజ్యోతిష్కుల మోసవు ప్రకటనల ను చూస్తున్నాము . హేతువాదసంఘం ఎన్నోసార్లు జ్యోతిష్కులను సవాల్ చేసింది . డాక్టరు ఏటి కోవూరు గారు ప్రపంచం అంతా జ్యోతిష్యాన్ని నిరూపించండి అనిసవాల్ చేసాడు. అమెరికన్ హేతువాది జేమ్స్ రాండీ జ్యోతిశ్యం నిజమని నిరూపిస్తే 5 కోట్ల రూపాయలు ఇస్తానని సవాల్ చేసాడు. ఇంతవరకు ఎవరు ముందుకురాలేదు . అందుకె ప్రజలను ఆమోసగాళ్ళనుండి చైతన్యం చేసేందుకు హేతువాదసంఘం ఈప్రకటన చేస్తుంది .

మీరు మీ ఫలితాలను పంపవలసిన అడ్రస్. నార్నెవెంకటసుబ్బయ్య, అద్యక్షుడు, ఏపి హేతువాదసంఘం , సమతానగర్, పదవ లైన్ , ఒంగోలు .523002 , 9290617819

సూర్య
విజయవాడ
బుధవారం
15 మే 2024





# ఓట్ల తొలగింపుపై న్యాయ పోరాటం చేస్తా

**ఈసీ, పోలీసుల తీరుపై మండిపడ్డ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత**

హైదరాబాద్... ఈసీ, పోలీసుల తీరుపై మండిపడ్డారు బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత. పోలింగ్ కేంద్రాల్లోని సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళితే పట్టించుకోలేదని ఆరోపించారు. తెలంగాణ లోక్ సభ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఆమె పోటీ చేశారు. మే 13న జరిగిన పోలింగ్ ప్రక్రియలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు.
తమకు ఓటు వేసేవాళ్లను అడ్డుకున్నారని తమ ఏజెంట్లు ఇచ్చిన సమాచారంతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లానన్నారు. అందుకే అక్కడ ఉన్న అధికారులను ప్రశ్నించానన్నారు. హిజాబ్ ధరించిన మహిళల నుంచి.. మర్యాదగా అడిగి ఐడీకార్డు తీసుకుని పరిశీలించానని చెప్పారు. అయితే హైదరాబాద్ నియోజకవర్గంలో చాలా బోగస్ ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు.
బోగస్ ఓట్లపై సీఈవో వికాస్రాజ్ను ముందే కలిశానని చెప్పారు. ఫిర్యాదు చేసినప్పుడు నగరంలోని బోగస్ ఓట్లు తీసేస్తామని చెప్పి ఈసీ ఇప్పటికీ వాటిని తొలగించలేదని విమర్శించారు. కేవలం బీజేపీకి ఓటు వేసేవారి ఓట్లను మాత్రమే తొలగించారని ఆరోపించారు.దాదాపు 1.50 లక్షల ఓట్లను తొలగించినట్లు లెక్కలు చెప్పారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తామన్నారు ఆమె. నాపై నమోదైన కేసులను లెక్క చేయనని సమాధానం ఇచ్చారు.

# వారణాసిలో ప్రధాని మోడీ నామినేషన్

**హాజరైన నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్**



వారణాసి... ప్రధాని నరేంద్రమోదీ వారణాసిలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ స్థానం నుంచి ప్రధాని వరుసగా మూడోసారి పోటీ చేస్తున్నారు. జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ సమర్పించే టైంలో మోదీ వెంట సాధువులు, యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ ఉన్నారు. మోదీ నామినేషన్ను నలుగురు నేతలు బలపర్చారు. వాళ్లలో అయోధ్య ఆలయ పూజారి, ఒకరు దళితుడు, మరో ఇద్దరు ఓబీసీ నేతలు ఉన్నారు. మోదీ నామినేషన్ కార్యక్రమానికి 18 మంది కేంద్ర మంత్రులు హాజరయ్యారు. యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ సహా 12 రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు. . బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజనాథ్ సింగ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి అదిత్యనాథ్, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ , మహారాష్ట్ర సీఎం ఏక్నాథ్ షిండే హాజరయ్యారు. అంతకు ముందు దశాశ్వమేధ ఘాట్ వద్ద గంగానదికి ఆయన పూజలు చేశారు.
అక్కడి నుంచి క్రూజ్లో నమో ఘాట్కు వెళ్లారు. కాలభైరవ ఆలయంలో ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నామినేషన్ దాఖలు చేశారు. వారణాసిలో చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఎన్డీయే 400 లోక్సభ సీట్లు సాధించ బోతోందని.. ఆంధ్రప్రదేశ్లో కూటమి క్లీన్స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2047కు వికసిత భారత్ లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని చెప్పారు. ప్రపంచంలోనే మన దేశం కీలకపాత్ర పోషించనుందన్నారు.



## సొంతిల్లు కారు లేవు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లోక్సభ ఎన్నికలకు వారణాసి పార్లమెంట్ కు నామినేషన్ పత్రాలతో పాటు తను దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం , ఆయనకు రూ. 3.02 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నాయి. రూ. 52, 920 నగదు కలిగి ఉన్నారు. ప్రధాని మోదీకి సొంతిళ్లు, కారు లేదని అఫిడవిట్ లో పేర్కొన్నారు. తన పేరు మీద ఎలాంటి భూమి కూడా లేదని మోదీ అఫిడవిట్లో తెలిపారు. ప్రధాని మోదీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ. 11 లక్షల నుంచి 2022-23 నాటికి రూ. 23.5 లక్షలకు రెట్టింపు అయిందని అఫిడవిట్ చూపుతోంది. ప్రధాని మోదీకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రెండు ఖాతాలు ఉన్నాయి. గాంధీనగర్లోని ఎస్బీఐ బ్రాంచ్లో మోదీ రూ.73,304 డిపాజిట్ చేయగా, ఎస్బీఐ వారణాసి బ్రాంచ్లో రూ.7వేలు మాత్రమే ఉన్నాయి. ప్రధానమంత్రి ఎస్బీఐలో రూ.2,85,60,338 విలువైన ఫిక్స్ డిపాజిట్ కూడా కలిగి ఉన్నారు. ప్రధానమంత్రి వద్ద రూ.2,67,750 విలువైన నాలుగు బంగారు ఉంగరాలు కూడా ఉన్నాయి. 2014లో తొలిసారిగా వారణాసి నుంచి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేసిన మోదీ విజయం సాధించి తొలిసారి ప్రధాని అయ్యారు. 2019లో ఈ స్థానం నుంచి పోటీ చేసి రెండో సారి ప్రధాని అయ్యారు. ముచ్చటగా మూడోసారి మోదీ వారణాసి బరిలో ఉన్నారు. జూన్ 1న చివరి దశలో వారణాసికి ఎన్నికలు జరగనున్నాయి.

# సైన్యంపై ఎదురు తిరిగిన పౌరులు

● పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఆగ్రహ జ్వాలలు ? ● ద్రవ్యోల్బణం, ఇస్లామాబాద్ దోపిడీపై జనం మండిపాటు
● ఓ పోలీస్పై మూకదాడి చేసి హత్య ● ఆందోళనకారులను అదుపు చేయడానికి భద్రతా దళాల కాల్పులు



ఇస్లామాబాద్... పాక్ ఆక్రమిత కశ్మీర్ హింసతో దద్దరిల్లిపోతోంది. ఇటీవల ఆందోళనకారులు ఓ పోలీస్పై మూకదాడి చేసి హత్య చేశారు. అవామీ యాక్షన్ కమిటీ చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. సోమవారం పాక్ ఆక్రమిత కాశ్మీర్లో జరిగిన ఆందోళనకారులపై సైన్యం కాల్పులు జరిపింది. ఈ ఘటనలో ముగ్గురు పౌరులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం జరిగిన అల్లర్లలో ఒక పోలీసు అధికారి సహా మరికొందరు పౌరులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ప్రాంతంలో వ్యాపారాలు పూర్తిగా మూతపడ్డాయి. శనివారం ఆందోళనకారులను అదుపు చేయడానికి భద్రతా దళాలు ఒక దశలో ఏకే-47తో కాల్పులు జరపాల్సి వచ్చింది. తక్షణమే ఇక్కడి పరిస్థితిని అదుపు చేయడానికి ప్రభుత్వం 2,300 కోట్ల పాకిస్థానీ రూపాయిలను విడుదల చేసినా.. పరిస్థితి అదుపులోకి రావడంలేదు. స్థానిక మంగ్లా డ్యామ్ నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును తమకు ఉచితంగా ఇవ్వాలని స్థానికులు బలంగా డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు.. గోధుమలపై రాయితీలు కల్పించాలని కోరుతున్నారు. ఈ ప్రాంతంలో ద్రవ్యోల్బణం అత్యంత తీవ్ర స్థాయికి చేరింది. ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో స్థానిక ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేశారు. వీటిని అడ్డుకునేందుకు ప్రభుత్వం 144 సెక్షన్ విధించింది. ఇటీవల పీవోకేలో ఉద్యమకారుడు అంజాద్ అయుబ్ మిర్జా మాట్లాడుతూ నిరాయుధులైన ప్రజలపై బలగాలు కాల్పులు జరుపుతున్నాయని ఆరోపించారు. దీంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారన్నారు. పొరుగు దేశం జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. ఇక్కడ పరిస్థితి చేజారిపోయింది. భారత ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. ఈ ప్రాంతానికి స్వాతంత్ర్యం కల్పించాలి అని డిమాండ్ చేశారు.

**మంగ్లా డ్యామ్లో పాక్ దోపిడీ..** 1967లో జీలం నదిపై మంగ్లా ఆనకట్టను నిర్మించారు. ఇక్కడ భారీ హైడ్రోపవర్ ప్లాంట్ ఉంది. 1975 నాటికే డ్యామ్ నిర్మాణ ఖర్చులు వచ్చేశాయి. ఒక్క 2010లోనే ఇక్కడ 250 బిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు. దీని ఆదాయం మొత్తం పాకిస్థాన్ ప్రభుత్వం తీసుకుంటుంది. పాక్ ఆక్రమిత కశ్మీర్లోని స్థానిక ప్రభుత్వానికి నయాపైసా కూడా ఇవ్వదు. మీర్పూర్ జిల్లాలోని అత్యంత సారవంతమైన భూములను తీసుకొని ఈ ఆనకట్ట నిర్మించారు. ఈ భూముల్లో వాస్తవానికి స్థానికులు ఆహార ధాన్యాలను పండించుకొనేవారు. డ్యామ్లో మొత్తం 1400 మెగావాట్ల విద్యుత్తు తయారవుతుండగా.. వీటిల్లో 300 మెగావాట్లను స్థానికంగా ఇస్తామని నాడు పాక్ ఇక్కడి ప్రభుత్వానికి హామీ ఇచ్చింది. కానీ, ఇక్కడి నుంచి పాక్ పంజాబ్లోకి విద్యుత్తు తరలించడం మొదలు పెట్టింది. వాస్తవానికి అక్కడి పంజాబ్ వాసులతో పోలిస్తే స్థానిక ప్రజలు ప్రతి యూనిట్కి అధిక ధర చెల్లించడం ప్రజల్లో అసంతృప్తిని రేపింది. పీవోకేలో ఏటా 20 లక్షల వృక్షాలను నరికేసి పాకిస్థాన్ తరలించి విక్రయిస్తారని పరిశోధకుడు డాక్టర్ షబ్బీర్చౌధ్రి వెల్లడించారు. ఫలితంగా స్థానికంగా మట్టిపెళ్లలు విరిగిపడటం, వరదలు రావడం వంటివి పెరిగాయి. ఈ ప్రాంతంలో ఏటా 300 కోట్ల పాకిస్థానీ రూపాయలకు సరిపడా పువ్వులు, వన మూలికలను పండిస్తారు. వీటిని పాక్ కార్పొరేషన్లు విక్రయించుకొని సొమ్ము చేసుకొంటున్నాయి. స్థానిక ప్రభుత్వానికి ఇచ్చే నిధులపై ఎటువంటి రికార్డులు లేవు. ఇక నీలం లోయలో అమూల్యమైన రత్నాలు దొరుకుతాయి. ఇక్కడి నుంచి పాకిస్థాన్ దాదాపు 40 బిలియన్ డాలర్లకు పైగా విలువైన రత్నాలను వెలికి తీసి విక్రయించుకొంది. ఈ ప్రాంతాన్ని ఈ స్థాయిలో దోచుకొన్న ఇస్లామాబాద్ స్థానికంగా మంచినీటి వ్యవస్థలను కూడా ఏర్పాటు చేయలేదు. మురికినీరు తాగి ఇక్కడ ఏటా వేలమంది ఆస్పత్రి పాలవుతున్నారు. ఈ ఆగడాలతో విసిగిపోయినా స్థానికులు తరచూ పాక్ పాలకులపై తిరుగుబాట్లు చేస్తున్నారు.

**భారత ఎఫెక్ట్..** పుల్వామా దాడి తర్వాత పాక్ నుంచి వచ్చే ఎండు ఫలాలు, రాతి ఉప్పు, సిమెంట్, జిప్సమ్ వంటి వాటిపై కస్టమ్స్ డ్యూటీని న్యూఢిల్లీ 200శాతం పెంచింది. ఫలితంగా పాక్ నుంచి దిగుమతులు పడిపోయాయి. 2019 తర్వాత కశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దుతో పాక్ పూర్తిగా వాణిజ్యాన్నే నిలిపివేసింది. ఆ ఆర్థిక ఒత్తిడి ఇస్లామాబాద్ మీదుగా పీవోకే పై పరోక్షంగా ప్రతికూల ప్రభావం చూపుతోంది.

# బైడెన్ను చంపాలనుకున్నా..

**వైట్హౌస్పై దాడి కేసులో నేరాన్ని అంగీకరించిన సాయి వర్షిత్**

వాషింగ్టన్: గతేడాది అమెరికా అధ్యక్ష భవనం వైట్హౌస్ వద్ద ఓ యువకుడు ట్రక్కు తో దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నిందితుడైన భారత సంతతి కుర్రాడు 20 ఏళ్ల కందుల సాయి వర్షిత్ను పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా అతడు కోర్టులో తన నేరాన్ని అంగీకరించాడు. బైడెన్ ప్రభుత్వాన్ని దించి.. నాజీ సర్కారును తీసుకొచ్చేందుకు తాను దాడికి పాల్పడ్డానని చెప్పినట్లు అటార్నీ తెలిపింది. దీంతో ఈ కేసులో అతడికి ఆగస్టు 23న శిక్ష ఖరారు చేయనున్నట్లు యూఎస్ () డిస్ట్రిక్ట్ కోర్టు వెల్లడించింది. 2023 మే 22న ఈ ఘటన చోటుచేసుకుంది. సాయి వర్షిత్ ( ) అద్దె ట్రక్కుతో వైట్హౌస్ వద్ద బీభత్సం సృష్టించాడు. శ్వేతసౌధంలోకి వెళ్లి అధికారాన్ని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యమని నిందితుడు విచారణలో అంగీకరించాడు. ఇందుకోసం అవసరమైతే అధ్యక్షుడు జో బైడెన్ ( ), ఇతరులను కూడా చంపాలని ముందుగానే ప్లాన్ చేసుకున్నట్లు చెప్పాడు. ఉద్దేశపూరితంగా ప్రజా ప్రభుత్వానికి హాని చేసేందుకు ఈ ఘటనకు పాల్పడినట్లు విచారణలో రుజువైందని యూఎస్ అటార్నీ తెలిపింది. కోర్టు పత్రాల ప్రకారం.. మే 22 సాయంత్రం మిస్సోరిలోని సెయింట్ లూయిస్ నుంచి సాయి వర్షిత్ వాషింగ్టన్ డీసీకి చేరుకున్నాడు. అక్కడ ఓ ట్రక్కును అద్దెకు తీసుకుని రాత్రి 9.35 గంటల ప్రాంతంలో వైట్హౌస్ వద్దకు వెళ్లి సైడ్వాక్పై వాహనాన్ని నడిపాడు. పాదచారులు భయాందోళనకు గురై పరుగులు పెట్టారు. అనంతరం శ్వేతసౌధం ఉత్తరభాగం వైపు భద్రత నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బారియర్స్ను ఢీకొట్టాడు. ఆ తర్వాత ట్రక్కును రివర్స్ చేసి మరోసారి ఢీకొట్టాడు. వాహనం నుంచి కిందకు దిగి నాజీ జెండాను పట్టుకుని నినాదాలు చేశాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు.

**కొన్ని వారాల పాటు ప్లాన్ చేసి..**
ఈ దాడి కోసం చాలా కాలం నుంచే ప్లాన్ చేసుకున్నట్లు సాయి వర్షిత్ విచారణలో తెలిపాడు. గతేడాది ఏప్రిల్లో వర్జీనియాలోని ఓ ప్రైవేటు సెక్యూరిటీ సంస్థను సంప్రదించి 25 మంది సాయుధ సిబ్బంది, సాయుధ కాన్వాయ్ కావాలని కోరాడు. అది సాధ్యం కాకపోవడంతో ఇతర కంపెనీలను సంప్రదించాడు. ఓ పెద్ద కమర్షియల్ ట్రక్కును అద్దెకు తీసుకునేందుకు యత్నించాడు. అవి కుదరకపోవడంతో చివరకు సంస్థ నుంచి చిన్నపాటి ట్రక్కును రెంట్కు తీసుకుని దాడికి పాల్పడ్డాడు. మిస్సోరిలోని ఛెస్టర్ఫీల్డ్కు చెందిన సాయి వర్షిత్ అమెరికాలో శాశ్వత నివాసం పొందిన భారత సంతతి కుటుంబం.
2022లో మార్క్వెట్ సీనియర్ హైస్కూలు నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. ప్రోగ్రామింగ్, కోడింగ్ లాంగ్వేజీలపై పట్టున్న అతడు.. డేటా అనలిస్ట్గా కెరీర్ను ఎంచుకోవాలని చూస్తున్నట్లు అతడి లింక్డిన్ ప్రొఫైల్ ద్వారా తెలిసింది. కాగా.. నిందితుడిపై ఇంతకుముందు ఎలాంటి క్రిమినల్ రికార్డ్ లేదని పోలీసులు గతంలో వెల్లడించారు.





● కఠోర తపస్సుతో గంగను రప్పించిన భగీరథుడు
● సహనం, ఓపిక ఆయన సొంతం
● శ్రీ భగీరథ జయంతి ఉత్సవాలలో ఈటల రాజేందర్

## తెలంగాణ ఉద్యమంలో
# సగరులది కీలక పాత్ర

తెలంగాణ బ్యూరో ప్రతినిధి తెలంగాణ ఉద్యమంలో సగరుల పాత్ర కీలకమని మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సగర ఉప్పర సంఘం ఆధ్వర్యంలో మాదమ్ శెట్టి కృష్ణసాగర్ అధ్యక్షతన భగీరథ జయంతి ఉత్సవాల ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ భగీరథ మహారాజుకు పూలమాల అంకృఎతులు కావించి పూజా కార్యక్రమాలు అనంతరం ఈటల రాజేదర్ మాట్లాడుతూ ఈ భూమండలానికి ఇంటి కాళ్లపై తపస్సు చేసి పవిత్ర గ్రంథం దివి నుండి భూమికి తీసుకువచ్చిన శ్రీ భగీరథ మహారాజు అని కొనియాడారు సగరులు కాకతీయ రాజుల కాలంలో ఈ తెలంగాణ రాష్ట్రంలో చెరువుల తొవ్వింది సగరులే అదేవిధంగా ఇండ్లు నిర్మాణాలు మొట్టమొదట నిర్మించింది సగర ఉప్పరులు ఇలా నిర్మిస్తూ ఈ నిర్మాణ రంగానికి అందరికీ గురువులు కూడా సగరులే ఆ విధంగా అందరికీ సేవ అందిస్తున్నారు అందుకని మేము మంత్రిగా ఉన్నప్పుడు సగర కులానికి పూర్తిగా సహకారం అందించాం అది మీకు అందరికీ తెలుసు అని చెప్పారు ఎప్పుడైనా మీకు అండగా ఉంటానని వారి తెలియపరిచారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ మనం భగీరథ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమని తెలియపరచారు, ఈ భగీరథ జయంతి కార్యక్రమంలో చిన్నారులచే నృత్య ప్రదర్శనలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో అతిథులుగా బంగారు నర్సింహ్మాసాగర్ రాష్ట్ర అధ్యక్షులు ఎంబీసీ డీ ఎన్ టి జాతీయ సంక్షేమ సంఘం, మాదంశెట్టి సువర్ణ సాగర్, పి సతీష్ సాగర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి టి నరసింహసాగర్, కౌన్సిలర్లు రాజిరెడ్డి ఉదయ్, ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్, కొంపల్లి సాగర ఉప్పర సంఘం అధ్యక్షులు పెద్ద బుద్ధుల శేఖర్ సాగర్, నాగారం సంఘం అధ్యక్షులు క్యాసాని రాజసాగర్, గండి మైసమ్మ సుదర్శన అధ్యక్షులు గంగరాజు సాగర్, ఉదయ్ సాగర్ ఆనంద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై కేటీఆర్ సమావేశం

● ఈ నెల 27న నల్లగొండ - వరంగల్ - ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ వ్యాప్తంగా లోక్సభ ఎన్నికలు ముగిశాయి. ఇక నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మిగిలింది. ఈ నేపథ్యంలో ఈ మూడు ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులతో కేటీఆర్ బుధవారం భేటీ కానున్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక వ్యూహం, కార్యాచరణపై కేటీఆర్ చర్చించి, దిశానిర్దేశం చేయనున్నారు. ఈ ఉప ఎన్నికకు బీఆర్ఎస్ తరవున ఏనుగుల రాకేశ్ రెడ్డి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 27వ తేదీ ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. జూన్ 5న ఓట్లు లెక్కిస్తారు. అధికారులు వెల్లడించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం పట్టభద్రుల నియోజకవర్గంలో మొత్తం 4,61,806 మంది ఓటర్లు ఉండగా వీరిలో మహిళా ఓటర్లు 1,74,794, పురుషులు 2,87,007 మంది, ట్రాన్స్జెండర్లు ఐదుగురు ఉన్నారు.



కాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,67,853 మంది ఓటర్లు ఉన్నారు. రాకేశ్ రెడ్డి సొంతూరు.. హనుమకొండ జిల్లాలోని హసన్పర్తి మండలం వంగపహాడ్. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన రాకేశ్ రెడ్డి.. బిట్స్ పిలానీలో మాస్టర్ మేనేజ్మెంట్ స్టడీస్, మాస్టర్స్ ఇన్ ఫైనాన్స్ పూర్తి చేశారు. సిటీ బ్యాంక్ మేనేజర్గా, జేపీ మోర్గాన్, ఫేస్బుక్ లాంటి పలు అంతర్జాతీయ కార్పొరేట్ కంపెనీల్లో బెంగళూరు, అమెరికాలలో ఏడేళ్ల పాటు ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు చేసిన ఆయన రాజకీయాలపై ఆసక్తితో రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2013లో బీజేపీలో చేరి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అంచెలంచెలుగా ఎదుగుతూ బీజేపీలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా, రెండు పర్యాయాలు రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేశారు.
బీజేపీలో వరంగల్ పశ్చిమ టికెట్ ఆశించిన రాకేశ్ రెడ్డి వరంగల్ కేంద్రంగా అనేక ఆధ్యాత్మిక, సామాజిక, సేవా కార్యక్రమాలు చేసి ప్రజల్లోకి చొచ్చుకెళ్లారు. కానీ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడంతో 2023, నవంబర్లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఉన్నత విద్యావంతుడు, మంచి వాగ్ధాటి, క్లీన్ ఇమేజ్తో పాటు, క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఫలితాలు రాబట్టగల సమర్థత, కష్టపడి పనిచేసే సొంత టీమ్ ఉండటం వారికి కలిసొచ్చే అంశాలు. యువతలో, విద్యావంతులలో మంచి పట్టున్న రాకేశ్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు, ఫాలోయింగ్ ఉండటంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించారు.

# త్వరలోనే కొత్త రేషన్ కార్డులు

● కావాలనే పవర్ కట్ చేస్తున్నారు ● హరీశ్ రావు కొందరితో తలతిక్క పనులు చేయిస్తున్నారు ● తెలంగాణలో బీజేపీ వేవ్ లేదన్న రేవంత్ రెడ్డి ● కాంగ్రెస్ 9 నుంచి 13 సీట్లు గెలుస్తుందన్న ముఖ్యమంత్రి ● కాంగ్రెస్, బీజేపీలలోకి ఎమ్మెల్యేలు వెళితే బీఆర్ఎస్ ఉండదన్న రేవంత్ రెడ్డి ● ఫోన్ ట్యాపింగ్ కేసుపై అసెంబ్లీలో చర్చిస్తామని స్పష్టీకరణ ● రైతు రుణమాఫీకి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తాం ● త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్యుత్ శాఖలో కొందరు కావా లనే పవర్ కట్ చేస్తున్నారని అందుకే కొన్నిచోట్ల విద్యుత్ కోతలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు కొందరితో ఇలాంటి తలతిక్క పనులు చేయి స్తున్నారని ఆరోపించారు. ఆయన హైదరాబాద్లో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... తెలంగాణలో బీజేపీ వేవ్ ఏమీ లేదని... తాము 9 నుంచి 13 లోక్ సభ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆరేడు స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీకి కనీసం డిపాజిట్లు కూడా దక్కవన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవని... ఆత్మహత్యలే ఉంటాయని... అందుకు బీఆర్ఎస్ నిదర్శనమన్నారు. తమకు బీజేపీతో మాత్రమే పోటీ అన్నారు. జాతీయస్థాయిలో బీజేపీకి పూర్తి మెజార్టీ రాదని జోస్యం చెప్పారు. మెదక్ లోక్ సభ స్థానంలో బీజేపీ మూడో స్థానానికి పడిపోతుందని పేర్కొన్నారు. సికింద్రాబాద్లో గతంలో కంటే మెరుగైన పోలింగ్ నమోదయిందన్నారు. సికింద్రాబాద్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం 20వేల మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు పూర్తిగా బీజేపీ కోసం పని చేశాయని ఆరోపించారు. రానున్న పదేళ్లు కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలలోకి ఎమ్మెల్యేలు వెళితే బీఆర్ఎస్ పార్టీ ఉండదన్నారు. ముదిరాజ్లకు మంత్రి పదవి ఇస్తామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులపై కేబినెట్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు ప్రభాకర రావు ఎవరో తనకు తెలియదని కేసీఆర్ అంటున్నారని కానీ ఈ కేసులో ఆయన ఉన్నట్లు కూడా తనకు తెలియదని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై అసెంబ్లీలో చర్చిస్తామని వెల్లడించారు. రేసింగ్ కేసులో నిధుల గోల్ మాల్పై విచారణ జరుగుతోందన్నారు. అకస్మిక తనిఖీలు, పర్యటనలు ఉంటాయని తెలిపారు. మూసీ నదిని ఆదాయవనరుగా మారుస్తామన్నారు.

**రైతు రుణమాఫీకి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తాం :** త్వరలో బ్యాంకర్లతో సమావేశమవుతామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీపై చర్యల చేపడతామన్నారు. రైతుల రుణాల మాఫీ కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని హాస్టళ్లకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఎన్నికలు ముగియగానే రేపటి నుంచి పాలనపై దృష్టి సారిస్తామన్నారు. హామీల అమలుపై సమీక్ష చేస్తామన్నారు. రైతు రుణమాఫీపై, గిట్టుబాటు ధర, విద్యా శాఖపై దృష్టి పెడతామన్నారు. ధరణిపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని రేషన్ షాపుల్లో అందించే ఆలోచన చేస్తున్నామన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు.

# ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని మే 20వ తేదీ వరకు పొడిగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించిన ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కేసులో రిమాండ్ ముగియడంతో కవితను వర్చువల్ గా ఆన్ లైన్లోనే రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. ప్రస్తుతం తిహార్ జైల్లో ఉన్న కవిత దర్యాప్తు కొనసాగుతోందని, రిమాండ్ పొడిగించాలని ఈడీ కోర్టుకు విజ్ఞప్తి చేసింది. 8 వేల పేజీల సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసినట్లు ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. ఈడీ విజ్ఞప్తి మేరకు ఈనెల 20 వరకు ఎమ్మెల్సీ కవిత కస్టడీ పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

## స్ట్రాంగ్ రూమ్లలకు
# తరలిన ఈవిఎంలు

● నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు అమరిక
● పాల్గొన్న ఎన్నికల పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు




ఆదిలాబాద్: తెలంగాణలో లోక్ సభ స్థానాలకు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 శాసనసభా నియోజక వర్గాలలో పోలింగ్ ప్రక్రియ ముగిసింది. అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవిఎం) లను ఓట్ల లెక్కింపు కేంద్రమైన అదిలాబాద్ జిల్లాలోని మూడు కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించామని సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్, రిటర్నింగ్ అధికారి రాజర్షి షా అన్నారు. ఆయా సెగ్మెంట్ల నుంచి తరలించిన ఈవీఎంలను జాగ్రత్తగా సరిచూసుకుని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకనుగుణంగా వాటిని స్ట్రాంగ్ రూమ్ లలో నియోజకవర్గాల వారీగా అమర్చడం జరిగిందన్నారు. మంగళవారం ఉదయం అభ్యర్థుల ఏజెంట్లు, ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్, రిటర్నింగ్ అధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేశారు. మంగళవారం ఉదయం 4.00 గంటల ప్రాంతంలో పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్ కు చేరుకున్న ఈవియం లను కట్టుదిట్టమైన భద్రత మధ్య స్థానిక టిటిడిసి హాల్ లో ఏర్పాటు చేసిన అదిలాబాద్, బోథ్ ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూమ్ లకు తరలించిన పిదప శాంతినగర్ లో ఏర్పాటు చేసిన ఈవిఎం గోదాంను పరిశీలించారు. అనంతరం అదిలాబాద్ లోని సంజయ్ పాలిటెక్నిక్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన నిర్మల్, ముదొల్, ఖానాపూర్, స్ట్రాంగ్ రూమ్ లలో, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన సిర్పూర్, ఆసిఫాబాద్ స్ట్రాంగ్ రూమ్ లలో ఈవిఎం లను భద్రపరిచి, ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, టిటిడిసిలో మూడు జిల్లాలకు సంబందించిన అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో స్క్రూటినీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ లు అదిలాబాద్ శ్యామలా దేవి, ఆసిఫాబాద్ దీపక్ తివారి, డిఆర్ఓ లోకేష్, మూడు జిల్లాల ఆర్డిఓ లు వినోద్, రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జీవాకర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంటు సీటు కాంగ్రెస్‌దే

**ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ**

హైదరాబాద్ ... పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంటు సీటు కాంగ్రెస్ గెల్చుకుంటుందని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 11 ఎంపీ సీట్లను గెలుస్తుందని తెలిపారు. మరోవైపు.. బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీ టీంమ్ అని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని విమర్శించారు. కేసీఆర్ ఆర్ఎస్ఎస్ ఏజెంట్ అని అన్నారు. నిన్న తెలంగాణలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు పువ్వు గుర్తుకు ఓటెయ్యమని చెప్పడం నిదర్శనం అని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. కేసీఆర్ కూతురు కవితను జైలు నుంచి బెయిల్ పై బయటకు తీసుకురావడానికి కేసీఆర్ బీజేపీతో లోపాయి కారి ఒప్పందం కుదుర్చుకున్నాడని షబ్బీర్ అలీ ఆరోపించారు. నిన్నటి వరకు దేశంలో ప్రాంతీయ పార్టీల నాయకులు ప్రధానమంత్రి అవుతారని చెప్పిన కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీని బీజేపీ పార్టీకి అమ్మిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని దుయ్యబట్టారు. ఐదు నెలలలో బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని అన్నారు. బీజేపీ పార్టీకి అమ్ముడుపోయిన పార్టీ బీఆర్ఎస్ అని తీవ్ర విమర్శలు చేశారు. మతతత్వ పార్టీతో కలిసిన బీఆర్ఎస్ పార్టీకి.. సెక్యులరిజం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు.

## ఎన్నికలతో సంబంధం లేకుండా
# ప్రజాసమస్యలపై ఉద్యమిస్తా

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎన్నికలతో సంబంధం లేకుండా నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమిస్తానని పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసిన బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం ఆయన పెద్దపల్లిలో మీడియాతో మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా పని చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలయ్యేంత వరకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని చెప్పారు. సింగరేణి కార్మికులకు ఐటీ మినహాయింపు, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ వేతనాలు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ పార్టీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీలో ఎవరు సీఎం అయినా మంచి సంబంధాలే ఉంటాయి

● ఎవరు అధికారంలోకి వచ్చినా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటాం
● పార్టీలో టిక్కెట్లు ఇచ్చిన వారికి పదవులు ఇవ్వలేము
● కేసీఆర్‌నే ఇప్పుడు ఎవరూ పట్టించుకోరు
● ఇక మల్లారెడ్డిని పట్టించుకుంటారా? అని ప్రశ్న
● మెదడు తక్కువ ఉన్నవాళ్లే కేంద్రపాలిత ప్రాంతమని మాట్లాడుతున్నారు : సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్లో ఎవరు ముఖ్యమంత్రి అయినా వారితో సత్సంబంధాలే ఉంటాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎవరు అధికారంలోకి వచ్చినా ఇరు రాష్ట్రాల సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటామని వెల్లడించారు. మంగళవారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... పార్టీలో టిక్కెట్లు ఇచ్చిన వారికి పదవులు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. మల్లారెడ్డి గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా కేసీఆర్కే దిక్కులేదు ఇక మల్లారెడ్డిని ఎవరు పట్టించుకుంటారని వ్యాఖ్యానించారు. ప్రయివేటు యూనివర్సిటీల్లో ఎవరు తప్పు చేసినా చర్యలు తప్పవన్నారు. హైదరాబాద్కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృఎద్ధి చేస్తామన్నారు. పదేళ్లలో వందేళ్ల విజన్ అందిస్తామన్నారు. లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయమని వ్యాఖ్యానించారు. సగం మంది కాంగ్రెస్లోకి, సగం మంది బీజేపీలోకి వెళతారన్నారు.

**కేటీఆర్ యూటీ వ్యాఖ్యపై స్పందించిన రేవంత్ రెడ్డి :** హైదరాబాద్ను కేంద్రపాలిత ప్రాంతంగా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న కేటీఆర్, బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి స్పందించారు. యూటీ గురించి మాట్లాడే వారికి మెదడు తక్కువగా ఉన్నట్లేనని విమర్శించారు. యూటీ ఎప్పుడు చేస్తారు. ఎవరు చేస్తారు? కేంద్రపాలిత ప్రాంతమనే అంశమే లేదన్నారు. కేటీఆర్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని విమర్శించారు.

# ప్రాంతీయ పార్టీలదే హవా

● బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలువబోతోంది ● ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు ● కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ ఎస్, వైఎస్సార్సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. ఐదు నెలలు టైం పాస్గా నడిపింది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్ను దూషించడానికి పరిమితం అయ్యాయి. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృఎషి స్థానిక సంస్థల ఎన్నికలకు వునాది కాబోతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చింది. క్షేత్ర స్థాయిలో బాగాలేదు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది. కొత్త జిల్లాలను రద్దు చేయాలని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కారు. రైతుభరోసా అని చెప్పి మోసం చేశారు. రుణ మాఫీ విషయంలో తేదీలు మార్చుతూ సీఎం ఒట్లకు పరిమితమయ్యారు. రైతాంగమంతా ఒకటే అనుకుంటున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే వ్యవసాయం బాగుండే అంటున్నారు. రైతులు భగ్గున మండుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు కర్రుకాల్చి వాత పెట్టినట్టు అర్థమైంది. ఆ వ్యతిరేకత ఓట్ల రూపంలో కనబడుతుంది. ఆడబిడ్డల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్రమైన వ్యతిరేకత కనబడింది. కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు 100 రోజుల్లో 2500 ఇస్తామన్నారు. తులం బంగారం, స్కూటీ అన్నారు.. ఈ హామీలు నెరవేరలేదు. మంచినీళ్ల కోసం బిందెలు పట్టుకుని రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మహిళలు ఈ ప్రభుత్వాన్ని క్షమించే పరిస్థితి లేదు. 4 వేల పెన్షన్ ఇవ్వలేదు. ఈ ఐదు నెలల కాలంలో కాంగ్రెస్కు తోడైంది ఏం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ పట్ల కూడా తెలంగాణ ప్రజలకు సానుకూలత లేదు. తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలను గెలిపించినా ఏం అభివృఎద్ధి జరగలేదు. పెట్రోల్, డిజీల్, నిత్యావసర వస్తువుల ధరలు పిరం అయిన తర్వాత మోదీ మీద వ్యతిరేకత కనబడుతుంది.

కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను అర్థం చేసుకుని 17 నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాం. 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించి సామాజిక సమతూకాన్ని పాటించి, బలహీన వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ న్యాయం చేసిందని కేటీఆర్ తెలిపారు. బలమైన సీనియర్ నాయకులను పోటీలో పెట్టాం. కాంగ్రెస్ పార్టీ మాత్రం చివరి నిమిషంలో వచ్చిన పారాచూట్ లీడర్లకు సీట్లు కేటాయించింది. బీజేపీ అభ్యర్థులు ఆరేడుగురు, కాంగ్రెస్లో నలుగురు అభ్యర్థులు మా పార్టీ నుంచి పోయిన వారే ఉన్నారు. దీంతో ఆ పార్టీ అభ్యర్థుల పట్ల విముఖత కనబడింది. మా అభ్యర్థుల పట్ల ప్రజల్లో సానుకూలత కనబడింది. ఇవాళ రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటలు పట్టించే పరిస్థితి గులాబీ దండు తీసుకొచ్చింది. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు వ్యవహారం నడుస్తోంది. ఆరేడు సీట్లలో కాంగ్రెస్ పార్టీ బలహీనమైన నాయకులను పెట్టింది. కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్గిరి ఇలా ఆరేడు సీట్లలో డమ్మీ అభ్యర్థులను పెట్టి బీజేపీని గెలిపించేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించాడు. కిషన్ రెడ్డి కంటే ఎక్కువ రేవంత్ రెడ్డి కష్టపడ్డాడు అని కేటీఆర్ పేర్కొన్నారు.

# 12నుంచి 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తాం

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః లోక్సభ ఎన్నికల్లో 12 నుంచి 14 ఎంపీ సీట్లు గెలుస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. జయశంకర్ జిల్లా కాటారం మండలంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దత్తాత్రేయ స్వామి దర్శనం చేసుకోవడంతో తన జన్మదన్యమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అర్థమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక సీట్లు కాంగ్రెస్ గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేసిన బస్సుయాత్ర, పాదయాత్రతో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడబోతోందన్నారు. రాహుల్ పోరాటాల ఫలితాలు.. కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమి ప్రజలు ఓట్ల ద్వారా చూపిస్తున్నారని తెలిపారు. కొన్ని పార్టీలు అన్ని బావజాలలను పక్కనపెట్టి ప్రజల్లో సెంటిమెంట్ను రెచ్చగొట్టడానికి చూశాయని మండిపడ్డారు. ప్రజలు మాత్రం ఇండియా కూటమి వైపే మొగ్గు చూపారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# హామీలు ఎగనామంలో బీజేపీ నెం1



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రుణమాఫీ చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్ట్ సంక్షోభం ఎదుర్కొంటుందన్న బీజేపీ ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ వ్యాఖ్యలపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... లక్ష్మణ్ పండితుడిలా జాతకాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఆగస్టో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలో పడుతుందని ఆయన ఎలా అన్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్లో విలీనం చేస్తారు అనటంలో అర్థం ఏమిటి? అని ప్రశ్నించారు. 65 సీట్లు ఉన్న కాంగ్రెస్ ఎందుకు పడిపోతుంది? అని నిలదీశారు. అసలు బీఆర్ఎస్ నుంచి 25 మంది, బీజేపీ నుంచి మరో నలుగురైదుగురు తమ పార్టీలో చేరితే తమకే 90 సీట్లు దాటుతాయన్నారు. తెలంగాణలో తాము అధికారంలో ఉన్నప్పటికీ, లోక్ సభ ఎన్నికల సమయంలో ఎవరికీ ఇబ్బందులు కలిగించలేదన్నారు. పోలీస్ వ్యవస్థను కూడా దుర్వినియోగం చేయలేదన్నారు. స్వేచ్ఛగా ప్రశాంతంగా ఎన్నికలు జరిపించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతమైందన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చే పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. దేవుళ్లను అడ్డుపెట్టుకుని బీజేపీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. ఆ పార్టీ అన్నీ అబద్ధాలే చెబుతోందన్నారు. దేవుడి పేరు చెప్పుకోవడం... కన్ఫ్యూజ్ చేయడమే బీజేపీ అజెండా అని విమర్శించారు. హామీలు ఇచ్చి ఎగనామం పెట్టడంలో బీజేపీ నాయకులని మించిన వారు లేరన్నారు. మోసం అంటే ఎలా ఉంటుందో కూడా కాంగ్రెస్ పార్టీకి తెలియదన్నారు. చెప్పిన పనిని... ఇచ్చిన మాటను అమలు చేయటం మాత్రమే తమ పార్టీకి తెలుసునని వ్యాఖ్యానించారు. తమ పార్టీలోకి ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలు మనసు మార్చుకుని రావటం వేరు.. విలీనం వేరు అన్నారు. ఈ విషయంలో లక్ష్మణ్ తప్పుడు స్టేట్మెంట్ ఇచ్చారన్నారు. లక్ష్మణ్కు పొలిటికల్ చిప్ చెడిపోయినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కొత్త చిప్ వేసుకొని రావాలని... కావాలంటే దానికి అయ్యే ఖర్చును కూడా కాంగ్రెస్ ఇస్తుందన్నారు.

# కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ విలీనం

● రేవంత్ రెడ్డికి ఆగస్టు సంక్షోభం ● రాష్ట్రంలో బిజెపికి అత్యధిక సీట్లు ● గత ప్రభుత్వం అవినీతి ● కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ● టిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదు ● రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: లోక్ సభ ఎన్నికల్లో మోదీ ప్రభంజనం ఎదుర్కోలేక కాంగ్రెస్ పార్టీ అనేక కుట్రలు చేసింది. రిజర్వేషన్లు తొలగిస్తారంటూ దుష్ప్రచారం చేస్తూ సమాజాన్ని చీల్చేలా రాహుల్ గాంధీ నుంచి మొదలు రేవంత్ రెడ్డి వరకు ఫేక్ వీడియోలతో అయోమయానికి గురి చేశారని బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ ఆరోపించారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి ఎన్వి సుభాష్ తో కలిసి విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 370, ఎన్డీఏ కూటమికి 400 సీట్లు రాబోతున్నాయని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హామీలను, దేవళ్లపై పెట్టిన ఒట్టును ప్రజలు ఏమాత్రం విశ్వసించలేదన్నారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలుకు నోచుకోవాలంటే రూ. 2 లక్షల కోట్లు కావాలని వివరించారు. అయితే రాష్ట్రాన్ని మరింత అప్పులకుప్పగా మార్చి, తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి తీసుకెళ్తోందని ఘాటుగా స్పందించారు. సీఎం రేవంత్ సైతం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అవినీతిపరులపై చర్యలు తీసుకోలేదని, ధరణి సమస్యల పరిష్కారానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పాములా మారిందని విమర్శించారు. గ్యారేజ్ నుంచి కారు బయటకు వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.

బీఆర్ఎస్కు డిపాజిట్లు దక్కడమే గగనమని తెలిపారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో, బీఆర్ఎస్ విలీనం ఖాయమన్నారు. తెలంగాణ వచ్చినప్పుడే బీఆర్ఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేస్తామని కేసీఆర్ కుటుంబంతో కలిసి సోనియా గాంధీ కాళ్ల ముందు మోకరిల్లిన సంగతి తెలంగాణ సమాజానికి తెలుసని, అయితే అధికార దాహంతో విడిగా పోయిన విషయం ప్రజలకు మర్చిపోలేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పట్ల ప్రజాధరణను సహించలేక, పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపును అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరోక్షంగా ఏకమై అనేక కుట్రలు చేశారని ఆరోపించారు. కానీ తెలంగాణ ప్రజలు దేశాన్ని అభివృఎద్ధి దిశగా తీసుకెళ్తున్న నరేంద్ర మోదీకి మద్దతుగా నిలిచి బిజెపిని గెలిపించేందుకు ముందడుగు వేశారని లక్ష్మణ్ అన్నారు. లోక్ సభ ఎన్నికల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేల విడిచి సాము చేసి అలవిగాని హామీలు ఇచ్చారన్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టిన రేవంత్ రెడ్డి ఆగస్టులోపు రైతులకు రుణమాఫీ చేయకపోతే కాంగ్రెస్ పార్టీకి ఆగస్టు సంక్షోభం తప్పదని హెచ్చరించారు. బిజెపి రాజ్యాంగాన్ని మార్చుతుందన్న సీఎం రేవంత్ రెడ్డి చేసిన తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదని చెప్పారు. హామీలు అమలుచేయకపోతే ప్రజలు కాదు, కాంగ్రెస్ నేతలే తిరగబడుతారని లక్ష్మణ్ హెచ్చరించారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు ఆ పార్టీని విశ్వసించలేదన్నారు. ఫేక్ వీడియో తయారు చేసిన రేవంత్ రెడ్డి ఫేక్ సీఎం అని ఎద్దేవా చేశారు. లోక్ సభ ఎన్నికల్లో సహకరించిన కార్యకర్తలకు, ప్రజలకు, మీడియాకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిన్న జరిగిన ఎన్నికల సర్వేలు చూస్తుంటే భారతీయ జనతా పార్టీ అన్ని సీట్లలోనూ దూసుకుపోతోందన్నారు. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అన్ని పార్టీల కంటే ఎక్కువ సీట్లు సాధించబోతోందన్నారు. ప్రధానమంత్రిగా మరోసారి మోదీని గెలిపించాలని పట్టుదలతో పల్లెల్లో పేద వర్గాలు, వృఎద్ధులు సైతం ఏకపక్షంగా మోదీ వైపే మొగ్గుచూపినట్లు స్పష్టమవుతోందన్నారు. సహజంగా రెండు పర్యాయాలు ప్రభుత్వం కొనసాగితే వ్యతిరేకత ఏర్పడుతుంది. కాని, మోదీ ప్రజలకు చెప్పినవన్నీ చేసి చూపించారని ప్రజలంతా ఏకపక్షంగా మోదీ వైపు నిలిచారు. నరేంద్ర మోదీ కాంగ్రెస్ మాదిరిగా ఓట్ల కోసం గ్యారంటీలు, ఉచితాల పేరుతో ప్రలోభాలు పెట్టే వ్యక్తి కాదని బలంగా నమ్మారు. దేశాన్ని అభివృఎద్ధి వైపు తీసుకుపోయిన నాయకుడిగా మోదీని ప్రజలు భావించి ఏకపక్షంగా బిజెపి వైపు ప్రజలంతా మొగ్గు చూపారన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అలవి కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది. కాంగ్రెస్ వైఫల్యాలే బీఆర్ఎస్ విజయానికి సోపానాలని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రతో రాష్ట్రంలో రాజయకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయని పేర్కొన్నారు. బస్సుయాత్రతో బీఆర్ఎస్కు తెలంగాణ అంతటా సానుకూల వాతావరణం ఏర్పడిందని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్కు మంచి సీట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఓటు వేశారని, తన గెలువు కోసం కృఎషి చేసిన పార్టీ కార్యకర్తలు, ప్రజలకు కృఎతజ్ఞతలు తెలిపారు. గెలువు, ఓటములతో సంబంధం లేకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ పార్టీపై పోరాడుతామని ఆయన పేర్కొన్నారు.

# బీజేపీది అతి విశ్వాసమా?

● దేశంలో నాలుగు విడతల ఎన్నికలు ముగిసాయి ● తాము అనుకున్న లక్ష్యాన్ని చేరువ అయ్యామని చెబుతోన్న కమలనాథులు ● అసలు నాలుగు విడతల్లో దేశంలో మొత్తం లోక్ సభకు ఎన్నికలు జరిగినవే 376 సీట్లకు ● అందులో 370 సీట్లు గెలుస్తామని చెప్పటం దేనికి సంకేతం ● ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న రాజకీయ విశ్లేషకులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశంలో నాలుగు విడతల ఎన్నికలు ముగియగానే బీజేపీ తాము అనుకున్న లక్ష్యాన్ని చేరువ అయ్యామని చెబుతోంది. 370 సీట్లు గెలుస్తామని అంటోంది. అసలు నాలుగు విడతల్లో దేశంలో మొత్తం లోక్ సభకు ఎన్నికలు జరిగినవే 376 గా చెబుతున్నారు. వీటిలో నుంచి బీజేపీ ఏకంగా 370 టార్గెట్ రీచ్ అయినట్లుగా ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారం చాలా విడ్డూరంగా ఉందని అంటున్నారు. అంటే ఇప్పటికి జరిగిన ఎన్నికల్లో మొత్తానికి మొత్తం సీట్లను బీజేపీ గెలుచుకుంటుందని వారి నమ్మకమా అని ప్రశ్నిస్తున్నారు. ఏపీలో కూటమితో కలువుకుని పాతిక ఎంపీ సీట్లూ మాకే అని కమలనాథులు ధంకా భజాయించినా తెలంగాణాలో మొత్తం 17 ఎంపీ సీట్లలూ అన్నీ క్లీన్ స్వీప్ చేస్తామని చెబుతున్నారా అన్నది కీలకమైన ప్రశ్న. మరో వైపు చూస్తే బీజేపీకి కర్నాటకలోనే గతసారి వచ్చిన పాతిక ఎంపీ సీట్లలో కోత పడబోతోంది అని చెబుతున్నారు. ఇక ఇప్పటిదాకా చూసుకుంటే కనుక . నాలుగవ విడతను కలువుకుంటే 376 ఎంపీ సీట్లకు పోలింగ్ పూర్తి అయినట్లు అన్న మాట. మరి ఈ నంబర్ లో బీజేపీ 300కి పైగా సీట్లు గెలిచేస్తోంది అని ప్రచారం మొదలెట్టేశారు అగ్రశ్రేణి కమలనాథులు. దీని మీదనే ఇవుడు చర్చ సాగుతోంది. ప్రతీ విడత పోలింగ్ ముగియగానే మాకే ఎక్కువ సీట్లు అని అమిత్ షా నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచార సభలలో గట్టిగానే చెబుతున్నారు. మొదటి రెండు విడతలలో 192 ఎంపీ సీట్లకు పోలింగ్ ముగియగానే సెంచరీ కొట్టామని అమిత్ షా మీడియా తో మాట్లాడుతూ చెప్పారు. వందకు పైగా సీట్లు తొలి రెండు విడతలలోనే సాధించబోతున్నామని ఆయన అన్నారు. ఇక మూడవ విడత ముగియడంతోనే ఆ నంబర్ ని కాస్తా 200 కి పెంచేశారు. ఇవుడు నాలుగు విడతల పోలింగ్ పూర్తి అయింది. దాంతో మూడు వందలకు పైగా సీట్లు అని బీజేపీ నేతలు అంటున్నారు.

దీంతో ఇది ధీమాతో చెబుతున్న మాటా లేక జోస్యంగా చెబుతున్నారా లేక సర్వేలు చేయించుకుని చెబుతున్నారా అన్న చర్చ అయితే ముందుకు వస్తోంది. నిజానికి చూస్తే కనుక ఉత్తరాదిన బీజేపీని పెద్దగా అనుకూలత ఈసారి లేదని విశ్లేషణలు ఉన్నాయి. గతానికి కంటే తక్కువ సీట్లు వస్తాయని కూడా చెబుతున్న నేపధ్యం ఉంది. ప్రముఖ న్యాయ నిపుణుడు ప్రశాంత్ భూషణ్ అయితే తాజాగా మీడియాతో మాట్లాడుతూ బీజేపీకి 200 సీట్ల కంటే ఎక్కువ రావు అని అన్నారు. అది కూడా మొత్తం పోలింగ్ పూర్తి అయిన తరువాత అన్న మాట. అటువంటిది బీజేపీ మాత్రం ప్రతీ విడత పోలింగ్ ముగియగానే యాభై నుంచి వంద దాకా సీట్లు పెంచుకుని పోతోంది. మరి ఇది మిగిలిన ప్రాంతాలలో పోలింగ్ జరగని చోట్ల ఓటర్లను మభ్యపెట్టడానికే లేక నిజంగా దేశంలో కమల ప్రభంజనం ఉందా అన్న చర్చ సాగుతోంది.

దేశంలో కమలానికి అనుకూలంగా ఉంటే బీజేపీ నేతలు ఈ పొత్తుల ఎత్తులతో ఎందుకు ముందుకు సాగుతారు అన్నది కూడా ప్రశ్నగా ముందుకు వస్తోంది. మరో వైపు చూస్తే బీజేపీకి పట్టున్న చోటనే ఈసారి ప్రతికూలతలు ఎదురవుతాయన్నది సర్వేలు చెబుతున్న అసలు మాట అని అంటున్నారు. దీని మీద తెలంగాణా సీఎం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిన రేవంత్ రెడ్డి కూడా ఇటీవల మాట్లాడుతూ బీజేపీ అతి అంచనాల మీద సెటైర్లు వేశారు. నాలుగు విడతల పోలింగ్ లో ఎన్నికలు జరిగిన ఎంపీల సంఖ్య కంటే తక్కువ సీట్లకు పోటీ చేస్తున్న బీజేపీకి అన్ని సీట్లు ఎలా వస్తాయని ఆయన అంటున్నారు. అలాగే సౌత్ లో చూస్తే బీజేపీ కి ఎక్కడా పెద్దగా అవకాశాలు లేవని కూడా విశ్లేషణలు ఉన్నాయి. కానీ పోలింగ్ జరిగితే చాలు గెలిచేది మేమే అంటూ చెబుతున్న ఈ తరహా సర్వేలను బీజేపీ నేతల కామెంట్స్ ని సీరియస్ గా తీసుకునే వారున్నారా అన్నదే పెద్ద ప్రశ్న. ఏది ఏమైనా బీజేపీకి ఈసారి సీట్లు తగ్గుతాయని అంతా అంటున్న మాట. కానీ బీజేపీ మాత్రం సొంతంగా 370, ఎన్డీయే కూటమితో 400 సీట్లు అంటూ పదే పదే తన టార్గెట్లను జనంలో పెట్టడం అంటే అది ఒక రకమైన మైండ్ గేమ్ అని అంటున్నారు.

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

● ఈవియంలో భద్రంగా అభ్యర్థుల భవిష్యత్
● గతంకంటే పెరిగిన పోలింగ్ శాతం
● గెలుపుపై ఆశాభావం వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి : ఇటీవల ముగిసిన పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమా వారిదే అన్నట్టుగా ఉన్నారు. కరీంనగర్ , పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీ అభ్యర్థులు గెలుపుపై ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి జరిగిన ఎన్నికల్లో గతంతో పోలిస్తే కొంతమేర పోలింగ్ అధిక శాతం జరిగింది. ముఖ్యంగా యువత ఎన్నికల్లో ఓటు వేయడానికి ఉత్సాహం చూపారు. బిజెపి పార్టీ అభ్యర్థులు ప్రధాన మోడీ చేసిన అభివృఎద్ధి పనులు గెలిపిస్తాయని తద్వారానే తమకు ఎక్కువ ఓట్లు వచ్చి అధిక మెజారిటీతో గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ వారు రాష్ట్రంలో ఏర్పడిన కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనకు ,ఆరోగ్యారెంటీలకు ప్రజలు సానుకూలంగా ఉన్నారని కావున గెలువు తమదే అని విశ్వసిస్తున్నారు. మరోవైవు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశారనీ ప్రజలు ఆ పార్టీలను నమ్మడం లేదని తిరిగి బిఆర్ఎస్ పూర్వ వైభవం వస్తుందని ఈ ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా జూన్ 4వ తేదీన జరిగే ఎన్నికల కౌంటింగ్ తో ఎవరి కలలు నిజమవుతాయో తెలుస్తుంది.

## ఉపాధ్యాయులపై లాఠీ చార్జీ చేయించిన

# ఆర్డీఓపై చర్యలు తీసుకోవాలి

## టిపిటియఫ్ డిమాండ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్ లో సజావుగా పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వ హించిన ఉపాధ్యాయులు, ఎన్నికల నిబంధనల ప్రకారం తమకు రావాల్సిన 5 రోజుల భత్యం ఇవ్వాలని నియోజక వర్గ ఎన్నికల అధికారి అయిన స్థానిక ఆర్డీవో గారిని కోరడం జరిగిందని,అలాగే సిద్దిపేట, గజ్వేల్ తదితర ప్రాంతాలలో 5 రోజులు చెల్లించిన విషయాన్ని వారి దృఎష్టికి తీసుకెళ్లడం జరిగిందని,రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతిగా రెమ్యునరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న ఉపాధ్యాయులపై అసహనంతో పోలీసులతో లాఠీ చార్జి చేయించడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి.పి.టి.యఫ్) రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వై.అశోక్ కుమార్, పి. నాగిరెడ్డి లు తీవ్రంగా ఖండించారు. న్యాయంగా తమకు రావాల్సిన వేతన బత్యాలను ఇవ్వాలని అడిగిన వారిపై పోలీసుతో బలప్రయోగం చేయడం అత్యంత దారుణమన్నారు.

ఉపాధ్యాయులు ఎన్నికల విధుల పట్ల ఎంతో అంకిత భావం తో పనిచేస్తారని పొగిడిన అధికారులే, పనులు ముగించు కున్నాక సరియైన రెమ్యునరేషన్ ఇవ్వకుండా పోలీసులతో లాఠీ చార్జీ చేయడం అత్యంత బాధకరం. నిబంధనల ప్రకారం 5 రోజుల రెమ్యునరేషన్ చెల్లించ కుండా ఈ ఘటనకు కు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజుకి ప్రాతినిధ్యం చేసినట్లు వారాప్రకటనలో తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాపితంగా ఒకేరకమైన రెమ్యునరేషన్ చెల్లించాలని విజ్ఞప్తి చేసారు.

## స్ట్రాంగ్ రూమ్స్ వద్ద భద్రత కట్టుదిట్టం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈవీఎం, వీవీ ప్యాట్ల స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలు మోహరించారు. ఆయా స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్స్ వద్ద రౌండ్ ది క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. అలాగే స్ట్రాంగ్ రూముల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. స్ట్రాంగ్ రూమ్ల వద్ద కేంద్ర, రాష్ట్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేశారు. అగ్నిమాపక సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు. కాగా.. రాష్ట్ర వ్యాప్తంగా లోక్సభ పోలింగ్ ప్రక్రియ ముగిసింది.

నిన్న ఉదయం 7 గంటల పోలింగ్ మొదలవగా సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. కొన్ని చోట్ల సరైన సమయానికే పోలింగ్ ముగియగా.. మరికొన్ని పోలింగ్ బూత్ల వద్ద మాత్రం రాత్ర 11 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. 6 గంటల లోవు క్యూలో నిల్చున్న ఓటర్లకు నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కూడా కూడా ఓటు వేసే అవకాశం కల్పించారు. దీంతో పలు ప్రాంతాల్లో రాత్ర 11 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 64.74శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

# కేసీఆర్ బస్సు యాత్రతో పెరిగిన జోష్

● గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం పెరిగింది ● ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలువు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృఎదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకోని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు. ఒక వైవు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైవు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్కు హృఎదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలువు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి. ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్కు బ్రహ్మరథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటములు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

# ఓటింగ్ ఉప్పెన

# ఎవరిని ముంచేనో?



**పెరిగిన పోలింగ్ శాతం ప్రధాన పార్టీల్లో గుబులు రేపుతోంది. తమదే విజయం అంటూ గాంభీర్యం ప్రదర్శిస్తున్నప్పటికీ ఈవీఎంలలో నిక్షిప్తమైన రహస్యాన్ని ఛేదించే పనిలో ఉన్నారు. నియోజకవర్గాలు, మండలాలు, పంచాయతీలు వారీగా లెక్కలు వేసుకుంటున్నారు. ఇంకా ఫైనల్ పోలింగ్ శాతాలు తేలకపోవడం కూడా నేతలను కంగారు పెట్టిస్తోంది. పోలింగ్ రోజు మార్నింగ్ ఓటరు ఉత్సాహం చూసిన వారంతా ఎవరికి నచ్చినట్టు వాళ్ల లెక్కలు వేసుకున్నారు. తమకే అనుకూలంగా ఉందంటూ ప్రచారం చేసుకున్నారు. ఇంతలో వివిధ ప్రాంతాల్లో జరిగిన ఘర్షణలు కూడా గెలుపు అంచనాలను పూర్తి మార్చేసిందనే విశ్లేషణలు లేకపోలేదు. నాలుగు గంటల వరకు ఓ రకమైన పోలింగ్ నమోదు కాగా... ఆఖరి రెండు గంటల్లో నమోదైన పోలింగ్ అన్ని పార్టీల అభ్యర్థులకు టెన్షన్ పెట్టిస్తోంది. ప్రధానంగా మహిళలు, వృద్ధులు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ హక్కును వినియోగించుకున్నారు. ఇది అభ్యర్థులను ఏ తీరానికి చేరుస్తుందో అన్న టెన్షన్ అన్ని పార్టీల్లో ఉంది. మరి ఈ పోటెత్తిన ఓటు ఎవరిని పుట్టి ముంచుతుందో.... ఎవరి భవిష్యత్‌కు దారులు వేస్తుందో చూడాలి.**

ఏపిలో పోలింగ్ నాడు ఉదయమే ఉదయం ఆరు గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద మహిళలు పెద్ద ఎత్తున గుమిగూడారు. ఎండ ప్రభావం తీవ్రంగా లేకపోవడంతో వృద్ధులు కూడా భారీగా ఓటింగ్‌కు తరలి వచ్చారు. ఏపిలో 4, 14,01,887 మంది ఓటర్లలో రెండు కోట్ల పది లక్ష 58 వేల 615మంది మహిళలు ఉన్నారు. ఈ లెక్కన అభ్యర్థుల భవిష్యత్‌ను నిర్ణయించేది వీళ్లే అందుకే వీరి ఓటింగ్ శాతం పెరగడం ఎవరికి తలరాత మారుతోందో అన్న డిస్కషన్ పొలిటికల్ సర్కిల్‌లో జోరుగా సాగుతోంది. సోమవారం సాయంత్రానికి అందిన వివరాలు ప్రకారం మహిళా ఓటర్లలో 67 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇంకా అధికారిక లెక్కలు వెల్లడైతే ఎంత మంది పెరుగుతారో అన్నది ఆసక్తిగా మారింది. ఇలా మహిళలు, వృద్ధుల ఓట్లు శాతం పెరగడం, పల్లెలు కదలి వచ్చి ఓట్లు వేయడం తమకే అనుకూలంగా ఉంటుందని వైసీపీ నేతలు అంచనాలు వేస్తుండగా, ఇటు కూటమి కూడా తమకు కచ్చితంగా 120 సీట్ల వరకు వస్తాయని చెబుతుండటం విశేషం. కాగా జగన్ ప్రభుత్వం పథకాలన్నీ మహిళలు సక్రమంగా అందుతున్నందున వారంతా వచ్చి ఓట్లు వేశారని గెలుపు తమదేనని వైసీపీ ధీమాగా ఉంది. ఇక ఎక్కువ మంది యువత పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరడంతోపాటు కొత్త ఓటర్లు కూడా భారీ సంఖ్యలో రావడం వల్లే పోలింగ్ శాతం పెరిగిందని కూటమి పార్టీలు లెక్కలు వేస్తున్నాయి. మహిళకు ప్రకటించిన పథకాలు ఆకర్షితులు కావటంతో పాటు యవతకు భరోసా ఇచ్చేలా ఉద్యోగకల్పన, నిరుద్యోగ భృతితో తమ వైపు మొగ్గుచూపారని చెపుతున్నారు. అలాగే వృద్ధులకు వికలాంగులకు అందించే పెన్షన్ల పెంపుతో వారు కూడా తమకు ఓటు వేసేందుకే భారీ సంఖ్యలో వచ్చారని అంటున్నారు.

### ఎవరికి వారే



రాష్ట్రంలో పోలింగ్ శాతం పెరిగితే అది తమకే మేలు చేస్తుందని అధికార వైసీపీ, విపక్ష టీడీపీ, జనసేన, బీజేపీ చెప్తున్న నేపథ్యంలో సీఈవో వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈసారి భారీగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓట్లు వేయడంలో ఈసీ పాత్రతో పాటు రాజకీయ చైతన్యం కూడా పెరగడం కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో 83 శాతం పోలింగ్ టార్గెట్‌గా పనిచేస్తున్నట్లు గతంలోనే ఈసీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు 81 శాతం వచ్చినా సక్సెస్ అయినట్లే.

ఇలా ఎవరి లెక్కలు వారు వేసుకుంటున్నారు. గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నా నియోజకవర్గాలో ఉన్న అసంతృప్తులు, ఇతర లోపాలు తమ పుట్టి ఎక్కడ ముంచుతాయో అన్న కంగారు కూడా ఉండనే ఉంది. రాజకీయ విశ్లేషకులు కూడా ఫలితాలపై ఓ అంచనాకు రాలేకపోతున్నారు. గత పోలింగ్ శాతాలకు మించి పోలింగ్ శాతాలు నమోదు కావడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. మొత్తానికి పోలింగ్ శాతాలు చూసిన చాలా మంది నేతల బీపీ మాత్రం పెరిగిందని విశ్లేషణలు వినిపిస్తున్నాయి.





### రాయలసీమలోనూ పోటెత్తిన ఓటర్లు

రాయలసీమలో ఓటింగ్ శాతం భారీగా పెరిగింది. గతంలో కంటే అధిక శాతం నమోదైంది. ఏపీలో సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. మండుటెండను సైతం లెక్క చేయకుండా తరలివచ్చారు ఓటర్లు. ముఖ్యంగా మహిళలు పోలింగ్ కేంద్రాలకు బారులుదీరారు. యువత కూడా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎక్కువ ఉత్సాహం చూపించింది. ఇక సీఎం జగన్ సొంత జిల్లా కడపలో గతంలో కంటే ఎక్కువగా పోలింగ్ నమోదైంది. అదే విధంగా కర్నూలు జిల్లాలోనూ పొలింగ్ శాతం అత్యధికంగా నమోదైనట్లు గత పోలింగ్ గణాంకాలను పరిశీలిస్తే తెలుస్తోంది. నంద్యాలలో గతంలో మాదిరిగానే పోలింగ్ శాతం నమోదైంది. ఇదిలా ఉంటే అనంతపురం, హిందూపురం, తిరుపతి, చిత్తూరులో పోలింగ్ శాతం గతం కన్నా కాస్త తగ్గిందని చెబుతున్నారు అధికారులు.

ఇక నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఓటర్లు భారీ సంఖ్యలో పోటెత్తారు. గతం కన్నా ఒకశాతం ఎక్కువే పోలింగ్ నమోదైంది. రాయలసీమలోని అన్ని జిల్లాలతో పోలిస్తే అత్యధికంగా సత్యసాయి జిల్లాలో 82.77శాతం నమోదు అయింది. అత్యల్పంగా కర్నూలు జిల్లాలో 75.83 శాతం నమోదు అయినట్లు నిన్న ఈసీ విడుదల చేసిన గణాంకాలు చెబుతున్నాయి. అదే కడప జిల్లాలో 78.72శాతం, నంద్యాల 80.92, అనంతపురం 79.25, తిరుపతి 76.5, చిత్తూరు 82.65శాతం నమోదు అయ్యాయి. మొత్తం రాయలసీమను ఓవర్ ఆల్‌గా పరిశీలిస్తే.. 79.53గా నమోదైంది. ఇది సాయంత్రం 6 గంటల వరకు నమోదైన పోలింగ్ మాత్రమే. ఇక అర్థ రాత్రి వరకు కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ ఓటింగ్ శాతంపై ఈసీ ఒక అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. దానిని కూడా కలిపితే దాదాపు 80 శాతానికి పైగా పోలింగ్ నమోదైనట్లు అంచనా వేస్తున్నారు. ఈ పెరిగిన పోలింగ్




అధికార పార్టీ వైసీపీకి అనుకూలించే అంశంగా ధీమా వ్యక్తం చేస్తున్నారు కొందరు నేతలు. గతంలో లాగానే ఈసారి కూడా మహిళలు అధికశాతం ఓటింగ్‌లో పాల్గొనడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రభావం బాగా ఫలించిందని భావిస్తున్నారు. దీనిపై ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే పోటీ చేసిన అభ్యర్థుల్లో మాత్రం తీవ్ర ఉత్కంఠ నెలకొంది. తుది ఫలితాలు వెల్లడి కావాలంటే జూన్ 4వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

### ఫలితాల టెన్షన్.. ఉపశమనం కోసం నేతల ట్రిప్పులు



ప్రజలు ఎవరిని తమ ప్రతినిధిగా ఎన్నుకున్నారో తెలియాలంటే మరో మూడు వారాలు ఆగాల్సిఉండటంతో... లోక్‌సభ ఎన్నికల్లో ప్రజా తీర్పు ఏ విధంగా ఉండబోతుందనే టెన్షన్ నుంచి ఉపశమనం కోసం నేతలు జాలీగా ట్రిప్‌లు ప్లాన్ చేస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ తెలియాలన్నా జూన్ 1వ తేదీ వరకు ఆగాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రచార హడావుడి, మైకుల హోరు, రోడ్‌షోలు, ర్యాలీలు, సభలు, సమావేశాలతో హోరెత్తించిన ఫలితాలు వచ్చేలోపు కాస్త సేదతీరేందుకు సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా కొందరు విదేశాలకు వెళ్లేందుకు పయణమవుతుంటే.. మరికొందరేమో స్వదేశంలోనే పర్యాటక ప్రాంతాలకు కనీసం రెండు, మూడు వారాల పాటు గడపాలని ప్రణాళికలు వేసుకుంటున్నారు. ఒకటి రెండు వారాలపాటు తమను కలవడానికి కూడా ఎవరూ రావొద్దని ఆదేశిస్తున్నారు. మే 17 నుంచి ఐరోపా పర్యటనకు వెళ్లేందుకు ఏపీ ముఖ్యమంత్రి జగన్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే.

## అర్ధరాత్రి వరకు పోలింగ్



ఏపీలో నిన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అర్ధరాత్రి వరకూ సాగింది. ముఖ్యంగా రాష్ట్రంలో నివసిస్తున్న ఓటర్లతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున ఓటర్లు తరలివచ్చి ఇక్కడ ఓట్లేశారు. దీంతో భారీ ఎత్తున పోలింగ్ నమోదవుతున్నట్లు నిన్నే తేలిపోయింది. ఇందుకు తగినట్లుగానే నిన్న సాయంత్రం పోలింగ్ ముగిసిన తర్వాత క్యూలో ఉన్న వారు వేసిన ఓట్లతో కలిపి అర్ధరాత్రి 12 గంటలకు 78 శాతం పోలింగ్ నమోదైంది. అయితే ఆ తర్వాత కూడా పలు చోట్ల పోలింగ్ జరిగింది. దీని కోసం ఈసీ ప్రత్యేక ఈవీఎంలను కూడా పంపాల్సిన పరిస్థితి ఎదురైంది. దీంతో అప్పటికప్పుడు రిజర్వులో ఉన్న ఈవీఎంలను పంపి ఓట్లు వేయించింది. ఈ పరిస్థితుల్లో పోలింగ్ శాతం 80 దాటిపోతుందని రాజకీయ పార్టీలు ఇప్పటికే అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా మొత్తం మీద 81 శాతం పోలింగ్ జరిగినట్లు అంచనా వేస్తున్నట్లు తెలిపారు. నిన్న జరిగిన పోలింగ్ లో అర్ధరాత్రి 12 గంటల నాటికి 78.25 శాతం పోలింగ్ నమోదైనట్లు సీఈవో తెలిపారు. దీనికి పోస్టల్ ఓటింగ్ కూడా కలుపుకుంటే 79.4 శాతానికి ఇది చేరుతుందని వెల్లడించారు. గత ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి మొత్తం పోలింగ్ 79.8 శాతం జరిగిందని, ఈసారి ఆ రికార్డు బద్దలవుతుందని ఆయన అంచనా వేసారు. ఫైనల్ గా 81 శాతం పోలింగ్ నమోదయ్యే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. ఇప్పటికే ఈవీఎం ఓట్లను ఫామ్ 17ఏ రిజిస్టర్‌తో సరిపోల్చే కార్యక్రమం జరుగుతుందని అది పూర్తి కాగానే అధికారిక ప్రకటన చేస్తామన్నారు.



## కేఎల్ రాహుల్-సంజీవ్ గోయెంకా ఇష్యుపై కోచ్ లాన్స్ క్లూసెనర్ వివరణ ఇదీ..!

లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) సారథి కేఎల్ రాహుల్ పై ఆ జట్టు యజమాని సంజీవ్ గోయెంకా నలుగురి ముందే విరుచుకుపడటం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. అందరూ దీన్ని తప్పు పడుతున్నారు కూడా. తాజాగా దీనిపై లక్నో అసిస్టెంట్ కోచ్ లాన్స్ క్లూసెనర్ వివరణ ఇచ్చారు. క్రికెట్ను ప్రేమించే ఇద్దరు వ్యక్తుల మధ్య బలమైన సంభాషణ జరిగిందన్నారు. అందులో తనకేమీ తప్పు కనిపించలేదని ఆయన పేర్కొన్నారు. లాన్స్ క్లూసెనర్ మాట్లాడుతూ.. ఇద్దరు క్రికెట్ లవర్స్ మధ్య జరిగిన చర్చల్లో నాకెటువంటి సమస్య ఉన్నట్లుగా కనిపించలేదు. అదొక టీ కప్పులో తుపాను వంటిది. ఇలాంటి చర్చలతోనే టీమ్ల ప్రదర్శన మెరుగవుతుందని నా నమ్మకం. కాబట్టి ఇదంత పెద్ద విషయమేమీ కాదు. ఇక కేఎల్ రాహుల్ తనకున్న ప్రత్యేక స్టైల్తోనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. ఈ ఐపీఎల్ మాత్రం అతనికి చాలా కష్టంగా మారింది. కెప్టెన్గానూ అటు జట్టు వికెట్లు కోల్పోతుండటం తలనొప్పిగా పరిణమించింది. బ్యాటింగ్ విభాగం లక్నో జట్టును క్లిష్ట పరిస్థితుల్లో పడేసింది.
కీలకమైన సమయాల్లోనే వికెట్లు నిలబెట్టుకోలేకపోయింది అని తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆయన చెప్పుకొచ్చారు.కేఎల్ రాహుల్-సంజీవ్ గోయెంకా మధ్య అసలేం జరిగిందంటే..ఇటీవల సన్రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ పరాజయం పాలైంది. హైదరాబాద్ ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్లు ధాటిగా ఆడి 9.4 ఓవర్లలోనే ఎల్ఎస్జీ నిర్దేశించిన 166 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించేశారు.
దీంతో తమ జట్టు కనబరిచిన ప్రదర్శనపై ఫ్రాంచైజీ ఓనర్ సంజీవ్ గోయెంకా విసుగెత్తిపోయాడు. సారథి కేఎల్ రాహుల్ను మీడియాతో పాటు స్టేడియంలో అభిమానులు చూస్తుండగానే తిట్టిపోశాడు. ఈ వీడియో కాస్తా వైరల్ కావడంతో గోయెంకా తీరుపై నెటిజన్లు, క్రికెట్ ప్రేమికులు మండిపడుతున్నారు.

## టీమిండియాకు హెడ్ కోచ్ కావలెను..

# రేసులో తెలుగోడు!



టీమిండియా హెడ్ కోచ్ పదవికి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) దరఖాస్తులను ఆహ్వానించింది. ఆసక్తి కలిగినవారు మే 27, సాయంత్ర 6 గంటల లోపు ద దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. బీసీసీఐ సెక్రటరీ జై షా పేరిట ఉన్న ఈ ప్రకటనలో టీమిండియా పురుషుల టీమ్ హెడ్ కోచ్కు కావాల్సిన అర్హతలు, చేయాల్సిన పనుల గురించి ప్రస్తావించింది.
కొత్తగా ఎంపికయ్యే హెడ్ కోచ్.. పదవి కాలం మూడున్నరేళ్లు ఉంటుందని, 2027 డిసెంబర్ 31 వరకు కొనసాగుతారని పేర్కొంది. ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్గా ఉన్న రాహుల్ ద్రవిడ్ పదవి కాలం అప్కమింగ్ టీ20 ప్రపంచకప్ 2024తో ముగియనుంది. కొత్తగా హెడ్ కోచ్ పదవికి దరఖాస్తు చేసుకునేవాళ్ల వయసు 60 ఏళ్ల కంటే తక్కువగా ఉండాలని, పారితోషికం అనుభవాన్ని బట్టి ఉంటుందని బీసీసీఐ పేర్కొంది.
కొత్తగా బాధ్యతలు చేపట్టేవారు మూడు ఫార్మాట్లలో టీమిండియా ప్రధాన కోచ్గా పనిచేయాల్సి ఉంటుంది. అతనికి 14-16 మంది సహాయక సిబ్బంది ఉంటారు. జట్టు ప్రదర్శన, నిర్వహణకు హెడ్ కోచ్ పూర్తి బాధ్యత వహించాలి. సహాయక బృందానికి కూడా హెడ్ కోచ్ సారథ్యం వహిస్తాడు. భారత జట్టులోని క్రమశిక్షణ కోడ్లను సమీక్షించడం, నిర్వహించడం, అమలు చేయడం హెడ్ కోచ్ ప్రధాన బాధ్యత.

హెడ్ కోచ్ పదవికి ఉండాల్సిన అర్హతలు..

అంతర్జాతీయ క్రికెట్లో కనీసం 30 టెస్ట్ మ్యాచ్లు, లేదా 50 వన్డేలు ఆడి ఉండాలి. అంతర్జాతీయ క్రికెట్ అనుభవం లేకుంటే ఐసీసీ గుర్తింపు పొందిన ఏదైనా దేశానికి రెండేళ్లుగా కోచ్గా పనిచేయాల్సి ఉంటుంది. లేదంటే ఏదైనా ఐపీఎల్ టీమ్, ఫ్రాంచైజీ లీగ్స్లోని జట్లకు హెడ్ కోచ్గా కనీసం మూడేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి. కోచ్గా బీసీసీఐ లెవల్ 3 సర్టిఫికేషన్ కలిగి ఉండాలి.

రేసులో తెలుగోడు..

ప్రస్తుత హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశాలు లేకపోలేదు. ద్రవిడ్తో పాటు తెలుగు తేజం, హైదరాబాద్ సొగసరి బ్యాట్స్మన్ వీవీఎస్ లక్ష్మణ్ టీమిండియా హెడ్ కోచ్గా బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం అతను ఎన్సీఏ డైరెక్టర్గా కొనసాగడంతో పాటు అండర్ 19, భారత్ ఏ జట్లకు హెడ్ కోచ్గా వ్యవహరిస్తున్నారు.
విదేశీ కోచ్లు కూడా టీమిండియా హెడ్ కోచ్ పదవికి ఆసక్తి చూపిస్తున్నారు. ఆస్ట్రేలియా మాజీ కోచ్ జస్టిన్ లాంగర్తో పాటు టామ్ మూడీ వంటి దిగ్గజాలు ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే డంకన్ ఫ్లెచర్ తర్వాత బీసీసీఐ విదేశీ కోచ్లకు అవకాశం ఇవ్వలేదు.

## గుజరాత్ టైటాన్స్ ఔట్.. డేంజర్ జోన్‌లో సీఎస్‌కే, సన్‌రైజర్స్!

ఐపీఎల్ 2024 సీజన్ ప్లే ఆఫ్స్ సమరం రసవత్తరంగా మారింది. ఇప్పటికే ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకోగా.. తాజాగా గుజరాత్ టైటాన్స్ ఆ జాబితాలో చేరింది. సోమవారం జరగాల్సిన కేకేఆర్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయ్యింది.దాంతో అంపైర్లు ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. 19 పాయింట్లతో కోల్కతా నైట్రైడర్స్ తమ అగ్రస్థానాన్ని పదిలం చేసుకోవడంతో పాటు టాప్-2 బెర్త్ను ఖరారు చేసుకుంది. రాజస్థాన్ రాయల్స్తో జరిగే తమ చివరి మ్యాచ్లో ఓడినా.. కేకేఆర్ రెండో స్థానంలో నిలుస్తోంది. ఇప్పటికే 63 మ్యాచ్లు ముగియగా.. కేకేఆర్ మినహా మరే జట్టు అధికారికంగా ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకోలేదు.
16 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్కు దాదాపు ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు కాగా.. మరో రెండు స్థానాల కోసం చెన్నై సూపర్ కింగ్స్, సన్రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పోటీ పడుతున్నాయి.

ఓడితే ఇంటికే..

నేడు ఢిల్లీ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ తలపడనున్నాయి. ఇరు జట్లు చెరో 12 పాయింట్లతో ఉన్నాయి. ఢిల్లీకి ఇదే ఆఖరి లీగ్ మ్యాచ్ కాగా.. లక్నో సూపర్ జెయింట్స్కు ముంబై ఇండియన్స్తో మరో మ్యాచ్ మిగిలి ఉంది. సన్రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఘోర పరాజయం తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ రనట్ దారుణంగా పడిపోయింది.
ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరాలంటే ఢిల్లీ, ముంబైలను ఓడించాలి. అంతేకాకుండా సన్రైజర్స్, సీఎస్కే తమ తదుపరి మ్యాచ్లో ఓడిపోవాలి. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ ఈ మ్యాచ్ గెలిచినా ప్లే ఆఫ్స్ చేరలేని పరిస్థితి. గత మ్యాచ్లో ఆర్సీబీతో ఆ జట్టు 47 పరుగుల తేడాతో ఓటమిపాలవ్వడంతో రనట్ పడిపోయింది. లక్నోతో గెలిచినా.. సీఎస్కే, ఆర్సీబీ కంటే మెరుగైన రనట్ సాధించలేదు.





ఆర్సీబీ ప్లే ఆఫ్స్ చేరాలంటే..

0.387 రనట్తో ఆర్సీబీ ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఆ జట్టు తమ చివరి లీగ్ మ్యాచ్ను బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్తో తలపడనుంది. ఈ మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్ను ఆర్సీబీ 18 ప్లస్ రన్స్ తేడాతో ఓడించాలి. లేదా 18.1 ఓవర్లలోనే సీఎస్కే విధించిన లక్ష్యాన్ని ఛేధించాలి.
అప్పుడే సీఎస్కే కంటే మెరుగైన రనట్ సాధించి ప్లే ఆఫ్స్కు అర్హత సాధిస్తోంది. అంతేకాకుండా సన్రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ తమ చివరి రెండు మ్యాచ్లో కనీసం ఒక్క మ్యాచ్ అయినా ఓడాలి.

డేంజర్ జోన్లో సన్రైజర్స్ హైదరాబాద్..

14 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్న సన్రైజర్స్ హైదరాబాద్.. తమ చివరి రెండు మ్యాచ్లో కనీసం ఒక్క మ్యాచ్ అయినా మెరుగైన రనట్తో గెలవడం కీలకం. ఈ రెండు మ్యాచ్లో ఓడితే మాత్రం సన్రైజర్స్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంటుంది.
సన్రైజర్స్ తమ చివరి రెండు మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్తో తలపడనుంది. ఈ రెండు మ్యాచ్లో సన్రైజర్స్ ఓడి.. లక్నో సూపర్ జెయింట్స్ ఒక్క మ్యాచ్లో ఓడినా ఆర్సీబీ, సీఎస్కే ప్లే ఆఫ్స్ చేరుతాయి.

## హార్దిక్ పాండ్యాను ఎంపిక చేయవద్దన్న రోహిత్ శర్మ



## వెలుగులోకి సంచలన విషయాలు!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా మధ్య విభేదాలు తారా స్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2024 సీజన్ తుది దశకు చేరినా.. ఈ ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుందంట. ఈ సీజన్ ఐపీఎల్లో హార్దిక్ పాండ్యా సారథ్యంలో రోహిత్ శర్మ ఆడగా.. అప్కమింగ్ టీ20 ప్రపంచకప్లో హిట్ మ్యాన్ సారథ్యంలో స్టార్ ఆల్రౌండర్ ఆడాల్సి ఉంది.
ఐపీఎల్లో హార్దిక్ పాండ్యా సారథ్యంలోని ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమైంది. వరుస పరాజయాలతో అందరి కన్నా ముందే టోర్నీ నుంచి నిష్క్రమించింది. హార్దిక్ పాండ్యాను కెప్టెన్ చేయడమే ఆ జట్టు ఆట తీరును దెబ్బతీసిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ ఇవ్వడం రోహిత్ శర్మతో పాటు ఆ జట్టు సీనియర్ ఆటగాళ్లందరికి ఇష్టం లేదని, దాంతో టీమ్ రెండు గ్రూపులుగా విడిపోయిందనే ప్రచారం జరిగింది.
మైదానంలోనూ ఈ ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు ఉన్నట్లు స్పష్టమైంది. అయితే టీ20 ప్రపంచకప్ జట్టు ఎంపిక సమయంలోనూ ఈ ఇద్దరి మధ్య విభేదాలు కొనసాగినట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యాను ఎంపిక చేయవద్దని కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు ఛీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ సూచించారని ఓ జాతీయా వెబ్సైట్ ఓ కథనాన్ని ప్రచురించింది.
హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్తో పాటు ఇతర సెలెక్టర్లు వారి సూచనలను పట్టించుకోకపోవడంతో తప్పని పరిస్థితుల్లో హార్దిక్ పాండ్యాను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా టీ20 ప్రపంచకప్ అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్కు రిటైర్మెంట్ కూడా ప్రకటిస్తాడని పేర్కొంది. ప్రత్యామ్నాయ ఆటగాడు లేకనే హార్దిక్ పాండ్యాను జట్టులోకి తీసుకున్నామని అజిత్ అగార్కర్ సైతం టీమ్ ప్రకటన సందర్భంగా మీడియాకు చెప్పాడు.
ఐపీఎల్ 2024 సీజన్లో హార్దిక్ పాండ్యా దారుణంగా విఫలమయ్యాడు. కెప్టెన్సీ ఒత్తిడితో ఆల్రౌండర్గా తీవ్రంగా నిరాశపరిచాడు. 13 మ్యాచ్లో 200 పరుగులు మాత్రమే చేసిన అతను బౌలింగ్లో 11 వికెట్లే పడగొట్టాడు.
ఇక ముంబై ఇండియన్స్ నుంచి నలుగురు ఆటగాళ్లు టీ20 ప్రపంచకప్కు ఎంపికయ్యారు. రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా ప్రపంచకప్కు ఎంపిక చేసిన 15 మంది జట్టులో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. జూన్ 1 నుంచి 29 వరకు అగ్రరాజ్యం అమెరికాతో పాటు వెస్టిండీస్ వేదికగా టీ20 ప్రపంచకప్ జరగనుంది.

## మే 18 అంటే కోహ్లీకి పూనకాలే..

## సీఎస్‌కేకు దబిడి దిబిడే!



ఐపీఎల్ 2024 సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) అనూహ్యంగా పుంజుకుంది. ఫస్టాఫ్ సీజన్లో వరుస ఓటములతో చతికిల పడిన ఆర్సీబీ.. సెకండాఫ్లో మాత్రం దుమ్మురేపుతోంది. తొలి 8 మ్యాచ్లో ఒక్క విజయమే నమోదు చేసిన ఆర్సీబీ.. తర్వాతి ఐదు మ్యాచ్లకు ఐదు గెలిచి ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది.ఇప్పటి వరకు 13 మ్యాచ్లు ఆడిన ఆర్సీబీ 6 విజయాలు, 12 పాయింట్లతో పాటు 0.387 రనట్తో పాయింట్స్ టేబుల్లో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఈ లీగ్లోని తమ చివరి మ్యాచ్ను ఆర్సీబీ మే 18(శనివారం)న చెన్నై సూపర్ కింగ్స్తో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆడనుంది. ఆర్సీబీ ప్లే ఆఫ్స్ చేరాలంటే.. తమ చివరి మ్యాచ్లో 18 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ను ఓడించాలి. లేదా 18.1 ఓవర్లలోనే సీఎస్కే విధించిన లక్ష్యాన్ని ఛేధించాలి. అప్పుడే సీఎస్కే కంటే మెరుగైన రనట్ సాధించి ప్లే ఆఫ్స్కు అర్హత సాధిస్తోంది.అంతేకాకుండా సన్రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ తమ చివరి రెండు మ్యాచ్లో కనీసం ఒక్క మ్యాచ్ అయినా ఓడాలి. సన్రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ చివరి రెండు మ్యాచ్లో ఓడితే ఆర్సీబీతో పాటు, సీఎస్కే ప్లే ఆఫ్స్ ఈ శనివారం జరిగే మ్యాచ్లోనూ కోహ్లి చెలరేగి సీఎస్కేను ఓడిస్తాడని, తద్వారా ఆర్సీబీ ప్లే ఆఫ్స్ చేరుతుందని అతని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## నా మిడిల్ ఫింగర్‌ను చూపించలేను సర్

### హర్షా భోగ్లేకు నితీష్ రాణా అదిరిపోయే పంచ్!



కోల్కతా నైట్రైడర్స్ స్టార్ బ్యాటర్ నితీష్ రాణా.. ప్రముఖ కామెంటేటర్ హర్షా భోగ్లేకు అదిరిపోయే పంచ్ ఇచ్చాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా గుజరాత్ టైటాన్స్, కేకేఆర్తో సోమవారం జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. ఈ క్రమంలోనే అధికారిక బ్రాడ్కాస్టర్ హోస్ట్ హర్షా భోగ్లే .. నితీష్ రాణాతో కలిసి మాట్లాడాడు.ఈ సందర్భంగా నితీష్ రాణా చేతి వేలి గాయం గురించి ప్రశ్నించగా.. అతను తనదైన శైలిలో బదులిచ్చాడు. 'నితీష్ రాణా.. నీ చేతులు చూస్తుంటే ఏదో గాయమైనట్లు ఉంది. అంత మంచిదేనా?'అని హర్షా భోగ్లే ప్రశ్నించాడు. అంతా బాగానే ఉందని బదులిచ్చిన నితీష్ రాణా.. తన మిడిల్ ఫింగర్ను చూపించలేనని చెప్పాడు. 'అంతా బాగానే ఉంది సర్. నా ఫింగర్ను మీకు చూపించలేను. ఎందుకంటే అది మిడిల్ ఫింగర్. మీకు చూపించడం భావ్యం కాదు.'అని చెప్పడంతో అక్కడ నవ్వులు పూసాయి. 10 మ్యాచ్ల తర్వాత తుది జట్టులో చోటు దక్కించుకోవడం సంతోషంగా ఉందని, ఈ కఠిన సమయం తనకు సవాల్గా సాగిందని పేర్కొన్నాడు.ఐపీఎల్లో తానెప్పుడు ఇన్ని మ్యాచ్లు బెంచ్కు పరిమితం కాలేదన్నాడు. కేకేఆర్ మేనేజ్మెంట్ తనపై నమ్మకం ఉంచడం గొప్పగా ఉందని, మ్యాచ్లో తాను ప్రభావం చూపగలనని నమ్మిందని తెలిపాడు. ప్రస్తుతం నితీష్ రాణా వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది.
కేకేఆర్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దవ్వడంతో ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. దాంతో గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకోగా.. కేకేఆర్ టాప్-2 ప్లేస్ను కన్ఫామ్ చేసుకుంది.

## ఆ భారత ప్లేయర్ నుంచి మేం నేర్చుకున్నాం



భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లిని పాకిస్థాన్ క్రికెటర్ మహ్మద్ రిజ్వాన్ కొనియాడాడు. కోహ్లి గొప్ప ప్లేయర్ అని, అతని ఆటను చూసి తమ జట్టు ఆటగాళ్లు ఎంతో నేర్చుకుంటున్నామని అన్నాడు. నెదర్లాండ్స్తో జరిగిన రెండో టీ20లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న అనంతరం రిజ్వాన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఐర్లాండ్ పర్యటనను ఓటమితో ప్రారంభించిన పాకిస్థాన్ ఎట్టకేలకు విజయాన్ని సాధించింది. ఆదివారం జరిగిన రెండో టీ20లో ఐర్లాండ్పై పాకిస్థాన్ ఏడు వికెట్ల తేడాతో నెగ్గింది. సిరీస్ను 1-1తో సమం చేసింది. మహ్మద్ రిజ్వాన్(46 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్లతో 75 నాటౌట్), ఫకార్ జమాన్(40 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్లతో 78) విజయంలో కీలకపాత్ర పోషించారు. మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 193 పరుగులు చేసింది. లోర్కన్ టెక్టర్(34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్లతో 51) హాఫ్ సెంచరీ సాధించాడు. గరెత్ డెలనీ(10 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్లతో 28 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన పాకిస్థాన్ 16.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది.
కాగా, 2020 నుంచి రిజ్వాన్ టీ20ల్లో సత్తాచాటుతున్నాడు. 79 మ్యాచ్లో 57 సగటుతో 2944 పరుగులు చేశాడు. పొట్టి ఫార్మాట్లో కనీసం 1000+ పరుగులు సాధించిన ఆటగాళ్లలో 50+ సగటు సాధించిన ఆటగాళ్లు కేవలం ఇద్దరే. విరాట్ కోహ్లితో పాటు రిజ్వాన్ ఈ ఘనత అందుకున్నాడు. ఈ నేపథ్యంలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న అనంతరం రిజ్వాన్ మాట్లాడాడు. "నంబర్ల గురించి ఆలోంచిచను. ఏవరేజ్ గురించి పట్టించుకుంటే మనం ఏవరేజ్ ప్లేయర్గానే ఉంటాం. మ్యాచ్ గురించి, పరిస్థితుల గురించి ఆలోచిస్తే ఉత్తమంగా ఉంటుంది. ఇక విరాట్ కోహ్లి గురించి చెప్పాలంటే... అతను మంచి ప్లేయర్. అతని నుంచి మేం ఎంతో నేర్చుకున్నాం. అతని పట్ల నాకెంతో గౌరవం ఉంది" అని రిజ్వాన్ అన్నాడు.

# 'వేట్టయాన్' షూటింగ్ పూర్తి




సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ పాత్రలో జై భీమ్ ఫేమ్ టీ.జే. జ్ఞానవేల్ దర్శకత్వంలో వేట్టయాన్ అనే చిత్రం రూపొందుతోంది. ప్యాన్ ఇండియన్ రేంజ్లో ఎన్నో ప్రముఖ చిత్రాలను నిర్మిస్తున్న లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ మీద సుభాస్కరన్ భారీ ఎత్తున ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాసిల్, రానా దగ్గుబాటి, మంజు వారియర్ వంటి భారీ తారాగణం నటిస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ వచ్చింది. రజినీకాంత్ ఈ మూవీ షూటింగ్ను పూర్తి చేసుకున్నారు. తన పాత్రకు సంబంధించిన షూట్ను పూర్తి చేయడంతో చిత్రయూనిట్ ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ మేరకు నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సోషల్ మీడియాలో ట్వీట్ వేస్తూ ఈ విషయాన్ని ప్రకటించింది. యూనిట్ సభ్యులు అంతా కలిసి రజినీకాంత్కి గ్రాండ్గా వీడ్కోలు పలికారు. ఇప్పటికే ఈ సినిమా మీద అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయన్న సంగతి తెలిసిందే. వేట్టయాన్ మూవీని ఈ ఏడాది అక్టోబర్లో విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఎస్.ఆర్. కతీర్ ఐ.ఎస్.సి సినిమాటోగ్రఫర్గా, ఫిలోమిన్ రాజ్ ఎడిటర్గా వ్యవహరిస్తున్నారు.

# 'సరిపోదా శనివారం'

## అల్యూమినియం ఫ్యాక్టరీలో హ్యూజ్ క్లైమాక్స్

నేచురల్ స్టార్ నాని తన అప్ కమింగ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోద శనివారం'లో సూర్య పాత్రలో మునుపెన్నడూ చూడని ఇంటెన్స్ పవర్-ప్యాక్డ్ క్యారెక్టర్లో కనిపించనున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ అడ్రినలిన్తో కూడిన యూనిక్ అడ్వంచర్ ని భారీ కాన్వాస్పై హై బడ్జెట్తో డివివి ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా చిత్ర బృందం క్లైమాక్స్ షూటింగ్ను ప్రారంభించింది. ఈ యాక్షన్ ఎపిసోడ్ కోసం హైదరాబాద్లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో హ్యూజ్ సెట్ను నిర్మించారు. ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తుండగా, ఎస్జే సూర్య కీలక పాత్రలో కనిపించనున్నారు. మురళి జి డివోపీగా పని చేస్తున్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# "బడ్డీ" ఫస్ట్ లిరికల్ సాంగ్

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ బడ్డీ. గాయత్రి భరద్వాజ్ హీరోయిన్గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న బడ్డీ సినిమా నుంచి ఈ రోజు ఫస్ట్ సింగిల్ రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు. నేటి ఉదయం 10 గంటలకు ఈ మూవీ ఫస్ట్ సింగిల్ 'ఆ పిల్ల కనులే..'ను రిలీజ్ చేయబోతున్నట్లు తెలిపారు. హిప్ హాప్ తమీజా ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న బడ్డీ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రిలీజ్ డేట్ ను త్వరలో అనౌన్స్ చేయబోతున్నారు.



# మే 17న 'మిరల్'



ప్రేమిస్తే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన భరత్ ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ మూవీ మిరల్తో మే 17న ప్రేక్షకుల ముందుకు రానున్నారు. భరత్ హీరోగా, వాణి భోజన్ హీరోయిన్గా విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, యాక్సెస్ ఫిల్మ్ ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కించిన మిరల్ మూవీని సీహెచ్ సతీష్ కుమార్ నిర్మించారు. హారర్, సస్పెన్స్ సీట్ ఎడ్జ్ థ్రిల్లర్గా రాబోతోన్న ఈ చిత్రానికి ఎం శక్తివేల్ దర్శకత్వం వహించారు. రీసెంట్గా విడుదల చేసిన ట్రైలర్ అందరినీ ఎంతగా భయపెట్టిందో అందరికీ తెలిసిందే. ట్రైలర్తో ఒక్కసారిగా మిరల్ మూవీ మీద అంచనాలు పెరిగాయి. శ్రీమతి. జగన్మోహిని జి డిల్లి బాబు సమర్పణలో రాబోతోన్న ఈ సినిమాను మే 17న గ్రాండ్గా విడుదల చేయనున్నారు. ఈ మేరకు వదిలిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. సినిమా కథ ఏంటి? ఏ పాయింట్ చుట్టూ తిరుగుతుంది? ప్రధాన పాత్రలు ఏంటి? అన్నది కూడా ఈ పోస్టర్లోనే చూపించారు. ట్రైలర్లోనూ ఓ వింత మాస్క్ హైలెట్ అయింది. ఇప్పుడు ఈ పోస్టర్లోనూ ఆ మాస్కు చూపించారు. అసలు ఆ మాస్క్ కథ ఏంటి? అనే ఆసక్తిని రేకెత్తించేలా ట్రైలర్, పోస్టర్ను డిజైన్ చేశారు. ఈ చిత్రానికి ప్రసాద్ ఎస్ ఎన్ సంగీతాన్ని అందించారు. సురేష్ బాలా సినిమాటోగ్రఫర్గా పని చేశారు. ఎడిటర్గా కలైవానన్ ఆర్ వ్యవహరించారు.

# 'రాజు యాదవ్' రియలిస్టిక్ ఎంటర్ టైనర్

బుల్లి తెర కమల్ హాసన్గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్ టైనర్ 'రాజు యాదవ్' తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చర్ష్మి డ్రీమ్స్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ను నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. రాజుయాదవ్ మే 17న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు కృష్ణమాచారి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. మాది మహబూబ్ నగర్. 15 ఏళ్ల క్రితం ఇండస్ట్రీకి వచ్చాను. నీది నాది ఒకే కథ, విరాటపర్వం చిత్రాలకు దర్శకుడు వేణు ఉడుగుల గారి దగ్గర అసోసియేట్ డైరెక్టర్ గా పని చేశాను. దీంతో పాటు ఒక స్పానిస్ ఫిల్మ్, మరిన్ని కొన్ని చిత్రాలకు సహాయ దర్శకుడిగా పని చేశాను. దర్శకుడిగా 'రాజు యాదవ్' నా తొలి చిత్రం. దాదాపు 90శాతం మనుషుల్లో ఎదో ఒక చిన్న లోపం వుంటుంది. ఈ కథకు ఒక లోపం వున్న పాత్ర కావాలి. ఈ తరహాలో కొత్త క్యారెక్టరైజేషన్ చెప్పాలని భావించాను. అలాంటి సమయంలో రాజేంద్రప్రసాద్ గారు, అలీ గారు నటించిన ఓ సినిమాలో కోటి రూపాయిలు లాటరీ టికెట్టు తగిలితే నవ్వుతూనే చనిపోయిన ఓ సీన్ వుంటుంది. సినిమా అంతా అలా నవ్వుతూనే ఉంటాడు. అది నా మైండ్ లో బాగా రిజిస్టర్ అయ్యింది. అలాగే ప్రముఖ క్రికెటర్ లక్ష్మీపతి బాలాజీకి చిన్నప్పుడు ఎదో సర్జరీ జరిగింది. దాని కారణంగా ఆయన మొహం ఎప్పుడూ నవ్వుతూవున్నట్లే కనిపిస్తుంది. తన నవ్వు వెనుక వున్న రహస్యాన్ని ఓ సందర్భంలో ఆయనే చెప్పారు. ఇలాంటి లోపంతో క్యారెక్టరైజేషన్ రాసుకుంటే బావుంటుందనిపించింది. చాలా ఫన్ జనరేట్ అయ్యే పాత్ర ఇది. ముందుగా చెప్పినట్లు క్యారెక్టరైజేష్ లో స్ఫూర్తి తప్పితే ఈ కథకి సంబధించి ఏ సినిమాని స్ఫూర్తిగా తీసుకోలేదు. సహజత్వం కూడకున్న సినిమాలంటే ఇష్టం. రాజు యాదవ్ కూడా రియలిస్టిక్ గా వుంటుంది. అన్నీ రియల్ లోకేషన్స్ షూట్ చేశాం. రాజు యాదవ్ వెరీ పెర్ఫార్మెన్స్ బేస్డ్ క్యారెక్టర్. కథ రాసుకున్న తర్వాత ఒకరిద్దరి హీరోలతో వర్క్ షాప్ నిర్వహించాం. ఎందుకో నాకు నమ్మకం కుదరలేదు. పాత్రలో జీవిస్తున్నట్లు అనిపించలేదు. ఒక మంచి ఆర్టిస్ట్ కోసం వెదకడం మొదలుపెట్టాను. అప్పుడు గెటప్ శ్రీను గారు ఈ పాత్రకు పర్ఫెక్ట్ అనిపించారు. తను ఇప్పటివరకూ కామెడీ కోణంలోనే కనిపించారు కానీ.. నిజానికి ఆయన చాలా ప్రతిభావంతుడైన నటుడు. అన్ని రకాల పాత్రలని చేయలడు. ఈ సినిమా చూసిన తర్వాత తను సౌత్ ఇండియా లో ఒక బెస్ట్ యాక్టర్ అని ప్రేక్షకులు చెబుతారు. ప్రేక్షకులు ఊహించిన దానికంటే ఎక్కువ స్థాయిలో వుంటుంది. రాజు యాదవ్ గెటప్ శ్రీను కెరీర్ లో గుర్తుండిపోయే సినిమా అవుతుంది. ఈ పాత్రలో ఆయన జీవించారు. ఇది మన స్నేహితుడి కథ, మన కథలా సహజంగా వుంటుంది. అందరికీ కనెక్ట్ అయ్యే కథ. గెటప్ శ్రీను గారు డైరెక్టర్స్ ఆర్టిస్ట్. చాలా డౌన్ టు ఎర్త్ వుంటారు. ఈ సినిమాతో ఆయన మరో స్థాయికి వెళ్తారు.



# రొమాంటిక్ కామెడీ చిత్రం "సంగీత్" ప్రారంభం

లహరి ఫిలిమ్స్, ఆర్.బి. స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న సంగీత్ చిత్రం పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. పలువురు సినీ ప్రముఖులు హాజరైన ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. నిహారిక కొణిదెల చిత్ర బృందానికి స్క్రిప్ట్ అందించగా, శౌర్య కెమెరా స్విచాన్ చేశారు. ముహూర్తపు షాట్కు ఎస్. ఎస్. కార్తికేయ క్లాప్ కొట్టారు. 'హంబుల్ పొలి టీషియన్ నోగ్రాజ్'తో ఎంతగానో గుర్తింపు పొందిన రచయిత-దర్శకుడు సాద్ఖాన్ సంగీత్ చిత్రానికి దర్శకత్వం వహిసున్నారు. ఈ సినిమా కోసం ఆకట్టుకునే కథాంశాన్ని ఎంచుకున్న ఆయన.. తెర మీద సరికొత్త అనుభూతిని పంచడం కోసం ప్రతిభగల టీంతో రాబోతున్నారు. ప్రేమ, కుటుంబ బంధాలు, జీవితంలోని మధురా నుభూతుల మేళవింపుతో సంగీత్ చిత్రం తెరకెక్కుతోంది. సమర్థ్ పాత్ర చుట్టూ కథ తిరుగుతుంది. సమర్థ్ పాత్రలో యువ ప్రతిభావంతుడు నిఖిల్ విజయేంద్ర సింహ కనువిందు చేయను న్నారు. తన సోదరుడి వివాహ వేడుకలో సమర్థ్ జీవితం ఎలాంటి ఊహించని మలుపు తిరిగింది అనేది వినోదా త్మకంగా చూపించ బోతున్నారు. చిత్ర దర్శకుడు సాద్ ఖాన్ మాట్లాడుతూ.. పెళ్లి సమయంలో ఓ కుటుంబంలో జరిగే సంఘటనలను వినోద భరితంగా చూపిస్తూ ప్రేక్షకులను నవ్వించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. తెలుగు సినీ పరిశ్ర మలో నిర్మాతలుగా తమదైన ముద్ర వేసిన నవీన్, చంద్రు, శ్రవంతి గార్లతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉంది. నిర్మాతలు ఇచ్చిన స్వేచ్ఛతో, చిత్ర బృందం సహకారంతో అద్భుతమైన చిత్రాన్ని అందిస్తామని నమ్మకంగా ఉన్నాము. అన్నారు.




# ఆ ఇద్దరికీ పోటీగా



బాలీవుడ్ స్టార్ హీరోయిన్గా కొనసాగుతున్న అలియాభట్ కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. వరుస విజయాలతో దూసుకుపోతుంది. ఏకంగా సీనియర్ భామలతోనే పోటీ పడుతుంది. వాళ్లతో సమాన పారితోషికం అందు కుంటుంది. హాలీవుడ్లో నటించిన అనుభవం. .బాలీవుడ్ క్రేజ్ దృాఎష్ట్యా భారీగానే సంపాది స్తుంది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా కథ నచ్చితే ఎలాంటి సినిమాలైనా ఓకే అంటూ ముందుకెళ్తుంది. అలాగే కియారా అద్వాణీ కూడా ఇదే దూకుడుతో సినిమాలు చేస్తోంది. స్టార్ హీరోకి హాని చేయొద్దంటూ గ్యాంగ్ స్టర్కి విన్నపం ఇప్పటికే నటిగా తన బ్రాండ్ బాలీ వుడ్లో వేసేసింది. ఎలాంటి పాత్రలైనా కియారా ఓకే అంటూ దూసుకుపోతుంది. యంగ్ హీరో లకు పర్ఫెక్ట్ ఛాయిస్ కియారా అనే ముద్రను వేసు కుంది. కియారా...అలియా భారీ స్టార్ డమ్ ఉన్న హీరోయిన్లు. అయితే వీళ్లిద్దరితో పాటు పోటీకి సై అంటోంది కీర్తిసురేష్. అమ్మడు ఇప్పుడే బాలీవుడ్ లో కెరీర్ మొదలు పెట్టింది. ఇంకా ఒక్క సినిమా కూడా రిలీజ్ చేయలేదు. కమిట్ అయిన చిత్రాలు ఆన్ సెట్స్లో ఉన్నాయి. అయినా తగ్గేదేలే అంటూ నార్త్లో ఆ ఇద్దరితో ఓ సినిమా విష యంలో పోటీకి దిగింది. కిలాడీ అక్షయ్ కుమార్ హీరోగా ప్రియదర్శన్ దర్శకత్వంలో ఓ సినిమా లాక్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో హీరోయి న్గా ఈ ముగ్గురి భామల పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

# యాషిక క్లీవేజ్ షో



యాషిక క్లీవేజ్ అదుర్స్ విజయ్ దేవరకొండ హీరోగా నటించిన నోటా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ యాషిక ఆనంద్. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన నోటా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ యాషిక ఆనంద్. ఈ అమ్మడు తెలుగు లో ఆ తర్వాత ఎక్కువగా నటించలేదు. కానీ తమిళంలో మాత్రం ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. అందాల ఆరబోత విషయంలో ఎప్పటికప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటూ ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు ఆకట్టుకునే పిక్స్ తో నెట్టింట వైరల్ అయ్యింది. క్లీవేజ్ షో తో అందాల విందు చేసిన ఈ అమ్మడి గురించి నెట్టింట చర్చనీయాంశం అయ్యింది. ఈ స్థాయిలో అందాల విందు చేస్తున్నా కూడా తెలుగు ఫిల్మ్ మేకర్స్ ఎందుకు ఈమెను లైట్ తీసుకుంటున్నారు అర్థం కావడం లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. థైస్ అందాలను చూపిస్తూ క్లీవేజ్ షో చేస్తూ ఈ అమ్మడి యొక్క అందాల విందు ఫోటో షూట్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ రేంజ్ లో అందాల విందు చేస్తున్న ఈ అమ్మడికి ముందు ముందు అయినా తమిళంతో పాటు తెలుగు లో కూడా ఆఫర్లు రావడం ఖాయం ఈ ఫోటోలు చూసిన కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044